

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 144 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 30 సెప్టెంబర్ 2025 | వెల : 4/-

### 42 శాతం రిజర్వేషన్ వల్ల

## ఎవ్వరికి నష్టం రాదు

- తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్
- స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లకు అందరూ సహకరించాలి
- 50 శాతం రిజర్వేషన్ పరిమితి గురించి కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు
- మార్పులు చేసుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించింది
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి న్యాయపరంగా, చట్టపరంగా ప్రభుత్వం ముందుకు వెళుతుంది
- అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇచ్చాయి

హైదరాబాద్

42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవరికీ నష్టం వాటిల్లదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లకు అందరూ సహకరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. 50 శాతం రిజర్వేషన్ పరి మితి గురించి కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, మార్పు లు చేసుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించిందని గుర్తుంచుకో వాలని ఆయన - మిగతా3లో





# మోగిన నగారా

### మూడు విడతల్లో పంచాయితీలు రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీలు

రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. పంచాయతీరాజ్‌శాఖ నుంచి రిజర్వేషన్ల సమాచారం అందడంతో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయింది. హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలకు న్యాయపరమైన ఆటంకాలు లేకుండా విస్తృతస్థాయిలో చర్చించిన తరువాత సోమవారం నాడు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది.

- ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన
- మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు
- నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు
- రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు
- 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు
- 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు

3



## రాజీనామాలు చేయకపోతే తొలగింపులే

- నేడే లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగుల రాజీనామా
- అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనకు వచ్చిన వెంటనే ప్రభుత్వ రంగంలో భారీగా ఉద్యోగుల తగ్గింపునకు శ్రీకారం
- రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రభుత్వ రంగంలో అత్యంత భారీ సంఖ్యలో నిష్క్రమణలు ఇవే కావడం గమనార్హం.
- ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగాల నుంచి తప్పుకొనే ఉద్యోగులకు ట్రంప్ సర్కారు స్వచ్ఛంద రాజీనామాల కార్యక్రమం అమలు



## ఈసీ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

- కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం
- అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం
- ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు



## రాహుల్ ప్రాణాలకు ముప్పు

- అమిత్ షాకు కాంగ్రెస్ సంచలన లేఖ
- ఏబీవీపీ మాజీ నేత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆగ్రహం
- ఈ విధమైన వ్యాఖ్యలు చేసిన నేతపై వెంటనే చర్యలు తీసుకోకపోతే లోక్‌సభలో ప్రతిపక్ష నేతపై హింసకు పాల్పడినట్లు నిర్ధారణ అవుతుంది
- రాహుల్ గాంధీని ఛాతీపై కాల్చి చంపాలని మహదేవ్ బహిరంగ ప్రకటన చేశారు
- రాహుల్ గాంధీకి ఎదురైన బెదిరింపు కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడి

## స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల మనసు గెలుచుకున్నాయి
- బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలు దెబ్బతిన్నాయి
- రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాం





## టీవీకే పార్టీనే పవర్ కట్ చేయమని కోరింది

- విజయ్ ర్యాలీ సందర్భంగా తాత్కాలికంగా విద్యుత్తు సరఫరా ఆపేయాలని టీవీకేనే తమకు వినతిపత్రం ఇచ్చింది
- రాష్ట్ర విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి
- ఘటన అనంతరం టీవీకే మాత్రం దీనిలో కుట్ర కోణం ఉందని ఆరోపణ
- ఉదయమే జనం వచ్చినా.. కావాలనే విజయ్ ఆలస్యంగా: కరూర్ తొక్కిసలాటపై ఎఫ్ఐఆర్

### తెలంగాణ బతుకమ్మకు

## రెండు గిన్నిస్ రికార్డులు



- గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది
- పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటించారు
- ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా మహా బతుకమ్మ కార్యక్రమం

హైదరాబాద్

తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్‌ను సొంతం చేసుకున్నాయి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి చరిత్ర సృష్టించాయి. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ కార్యక్రమాన్ని అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను అధికారులు చేపట్టారు. మహా బతుకమ్మ దగ్గర గిన్నిస్ బుక్ రికార్డు సభ్యుల పర్యవేక్షణ చేశారు. ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం - మిగతా3లో




## 'కన్సల్టెంట్‌గా పనిచేశా.. రూ.241 కోట్లు సంపాదించా

- జన్ సురాజ్ నిధులపై ప్రశాంత్ కిషోర్
- పార్టీ నిధులు పారదర్శకంగా, క్లీన్‌గా ఉన్నాయి
- పలు సంస్థలకు తాను కన్సల్టెంట్‌గా పనిచేసి మూడేళ్లలో రూ. 241 కోట్లు సంపాదించా
- 'నేను రూ.31 కోట్లు జీఎస్టీగా, రూ.20 కోట్లు ఆదాయపు పన్నుగా చెల్లించా
- రూ. 98 కోట్లు చెక్ చెల్లింపు ద్వారా జన్ సురాజ్‌కు విరాళంగా ఇచ్చా'

### బాకీ కార్డుతో రేవంత్ సర్కార్‌ను

## భరతం పడతాం

- ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే
- తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయి
- తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారు కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయి
- కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించాం

హైదరాబాద్

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్ర మని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే నని స్పష్టం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయని అన్నారు. సోమవారం - మిగతా3లో



# టీవీకే పార్టీనే పవర్ కట్ చేయమని కోరింది



**ఇంటర్నెట్ డెస్క్:** కరూర్ జిల్లాలో టీవీకే వ్యవస్థాపకుడు విజయ్ ప్రచార ర్యాలీలో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. దీనిలో కుట్ర కోణం ఉందని, విజయ్ ర్యాలీకి వచ్చిన తర్వాత కొంత సమయం పాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని చేసిన ఆరోపణలపై తమిళనాడు విద్యుత్తు బోర్డు స్పందించింది. విజయ్ ర్యాలీ సందర్భంగా తాత్కాలికంగా విద్యుత్తు సరఫరా ఆపేయాలని టీవీకేనే తమకు వినతిపత్రం ఇచ్చిందని ఆ రాష్ట్ర విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి ధ్రువీకరించారు. అయితే అందుకు తాము అంగీకరించలేదని వెల్లడించారు. సెప్టెంబర్ 27, 2025 రాత్రి ఈ రోడ్డులోని వేలుసామిపురం వద్ద భారీ జనసమూహం ఉంటుందని అంచనా వేస్తూ.. టీవీకే నుండి లేఖ అందిందని విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. అందులో ప్రజల భద్రతను దృష్టిలోఉంచుకొని.. విజయ్ మాట్లాడుతున్న సమయంలో కొంతసేపు విద్యుత్తు సరఫరాను నిలిపివేయాలని కోరారన్నారు. కానీ ఆ అభ్యర్థనను తాము తిరస్కరించామన్నారు. ఈ విషయంపై ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం స్పందిస్తూ.. తొక్కిసలాట జరిగిన వేదిక వద్ద కరెంటు కోత లేదని తెలిపింది. ఆ పార్టీ ఏర్పాటుచేసిన జనరేటర్లలో సమస్య కారణంగా కొన్ని లైట్లు మసకబారాయని జిల్లా కలెక్టర్ వివరణ ఇచ్చారు.

### టీవీకే నాయకులపై కేసు నమోదు

అయితే ఘటన అనంతరం టీవీకే మాత్రం దీనిలో కుట్ర కోణం ఉందని ఆరోపించింది. తమ నేత విజయ్ ర్యాలీ వేదికకు చేరుకున్నప్పుడు విద్యుత్ సరఫరా నిలిపివేశారని పేర్కొంది. దీంతో అభిమానులు ఆయన్ను చూసేందుకు ముందుకుకదిలారని.. ఈక్రమంలోనే తొక్కిసలాట జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. తొక్కిసలాటకు ముందు కొంతసేపు కరెంటు సరఫరా నిలిచిపోయినట్లు పలువురు ప్రత్యక్షసాక్షులు చెప్తున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది.

### కావాలనే విజయ్ ఆలస్యంగా వచ్చారు
### కరూర్ తొక్కిసలాటపై ఎఫ్ఐఆర్

చెన్నై: కరూర్‌లో టీవీకే అధ్యక్షుడు విజయ్ ప్రచారసభలో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు విజయ్ ఉద్దేశపూర్వక రాజకీయ బలప్రదర్శన వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. "విజయ్ ర్యాలీ శనివారం ఉదయం 9 గంటలకే ప్రారంభం కావాల్సి ఉంది. 11 గంటలకు భారీ ఎత్తున జనం తరలివచ్చారు. మధ్యాహ్నం ఆయన అభిమానులను ఉద్దేశించి మాట్లాడాల్సి ఉంది. కానీ ఆయన సాయంత్రం ఏడు గంటలకు వచ్చారు. భారీ జనసందోహాన్ని చూపించేందుకే ఉద్దేశపూర్వకంగా ఆయన ఆలస్యంగా వచ్చారు. దానివల్ల ప్రజలు అలా ఎండలో నిల్చొని అలసిపోయారు. విజయ్ వస్తోన్న బస్ షెడ్యూల్‌కు భిన్నంగా పలుచోట్ల ఆగింది. వాటికి ఎలాంటి అనుమతి లేదు. అది అలా ఆగడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అక్కడ గుమిగూడిన వారికి ఆహారం, మంచినీళ్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో లేవంటూ వచ్చిన హెచ్చరికలను నటుడితో పాటు సీనియర్ నాయకుడు ఎన్ ఆనంద్ విస్మరించారు. ఇక ఏడు గంటలకు విజయ్ వచ్చే సరికి ఆ జనసమూహాన్ని నిర్వహించడం కష్టమైపోయింది. అది తొక్కిసలాటకు దారితీసింది" అని ఎఫ్ఐఆర్‌లో పోలీసులు పేర్కొన్నారు. పార్టీ జిల్లా సెక్రటరీ మథియాళన్, స్టేట్ జనరల్ సెక్రటరీ ఆనంద్, స్టేట్ జాయింట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ తొక్కిసలాటకు సంబంధించి సోషల్ మీడియాలో షేర్ అయిన వీడియోలను పోలీసులు పరిశీలిస్తున్నారని సమాచారం. తప్పుడు సమాచారవ్యాప్తి వల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకే ఆ పరిశీలన అని తెలుస్తోంది. ఈ దుర్ఘటనలో కుట్రకోణం ఉందని, స్వతంత్ర దర్యాప్తు జరపాలంటూ టీవీకే మద్రాస్ హైకోర్టు ను ఆశ్రయించింది.

### కరూర్ పై కమిటీ

తమిళనాడులోని కరూర్ లో నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ర్యాలీలో జరిగిన ఘోర తొక్కిసలాట ఘటనపై ఎన్డీయే దృష్టి సారించింది. ఈ దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులు, వాస్తవాలను వెలికితీసేందుకు 8 మంది ఎంపీలతో కూడిన ఉన్నతస్థాయి నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ హేమమాలిని నాయకత్వం వహించనున్నారు. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సోమవారం ఈ కమిటీని ప్రకటించారు. ఈ బృందంలో మిత్రపక్షాలైన టీడీపీ, శివసేన పార్టీల ఎంపీలకు కూడా స్థానం కల్పించారు. టీడీపీ తరఫున ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే సభ్యులుగా వ్యవహరించనున్నారు. వీరితో పాటు కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్, తేజస్వి సూర్య, బ్రిజ్ లాల్, అపరాజిత సారంగి, రేఖా శర్మ వంటి బీజేపీకి చెందిన సీనియర్ ఎంపీలు కూడా ఈ కమిటీలో ఉన్నారుఇటీవల కరూర్ లో జరిగిన విజయ్ సభకు భారీగా జనం తరలిరావడంతో తొక్కిసలాట జరిగి, సుమారు 40 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలో, ఎన్డీయే ఏర్పాటు చేసిన ఈ బృందం త్వరలోనే కరూర్ లో పర్యటించనుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి, బాధితులు, స్థానిక అధికారులతో మాట్లాడి సమగ్ర వివరాలు సేకరించి, కేంద్ర ప్రభుత్వానికి నివేదికను అందజేయనుంది.

### చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి.. కరూర్ తొక్కిసలాట ఘటనలో 41కి చేరిన మృతుల సంఖ్య

కరూర్ తొక్కిసలాట ఘటనలో తీవ్ర అస్వస్థకు గురైన ఓ వృద్ధురాలు చికిత్స పొందుతూ సోమవారం మరణించింది. దాంతో ఇప్పటివరకు ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి పెరిగింది. కరూర్ జిల్లాకు చెందిన 65 ఏళ్ల వృద్ధురాలు సుగుణ శనివారం రాత్రి నటుడు విజయ్ ఎన్నికల ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో కిందపడి తీవ్ర అస్వస్థతకు గురైంది. అప్పటి నుంచి ఆమె వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఇవాళ చనిపోయింది. ఇప్పటివరకు ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి చేరగా.. వారిలో 18 మంది మహిళలు, 13 మంది పురుషులు, 10 మంది చిన్నారులు ఉన్నారు. ఆ 10 మంది చిన్నారుల్లో ఐదుగురు బాలురు కాగా.. మరో ఐదుగురు బాలికలు. మృతుల్లో 34 మంది కరూర్ జిల్లాకే చెందిన వారు కాగా.. ఈరోడ్, తిరుప్పూర్, దిండిగల్ జిల్లాలకు చెందిన వారు ఇద్దరేసి ఉన్నారు. మరొకరు సాలెం జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతుల్లో రెండేళ్ల చిన్నారి కూడా ఉన్నారు. ఓ 28 ఏళ్ల మహిళ, తన ఇద్దరు పదేళ్లలోపు కుమార్తెలు కూడా ఈ ఘటనలో మరణించారు. అక్టోబర్‌లో పెళ్లి కోసం నిశ్చితార్థం జరిగిన 24 ఏళ్ల యువకుడు, 24 ఏళ్ల యువతి కూడా ఈ తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు.

# నేను ఎక్కడికీ పారిపోను: నేపాల్ మాజీ ప్రధాని ఓలి



**ఇంటర్నెట్ డెస్క్:** ఇటీవల నేపాల్‌లో జరిగిన జెన్-జెడ్ ఆందోళనల నేపథ్యంలో నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ దేశం వీడి వెళ్లనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై ఓలీ స్పందిస్తూ.. తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తాను దేశం విడిచి ఎక్కడికీ పారిపోనని అన్నారు. ఎటువంటి ఆధారం లేని ఈ ప్రభుత్వానికి దేశాన్ని అప్పజెప్పి తాను పారిపోతానని అనుకుంటున్నారా..? అని పార్టీ యువ విభాగాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం తన భద్రత, అధికారిక హక్కులను రద్దు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తాను ఎవరికీ భయపడనని.. దేశంలోనే ఉండి తన రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తానని ఓలీ అన్నారు. దేశంలో శాంతిభద్రతలు, రాజ్యాంగ పాలనను తిరిగి పునరుద్ధరించడానికి కట్టుబడి ఉన్నానన్నారు. సుశీలా కార్కి నేతృత్వంలోని పరిపాలనకు ఎటువంటి చట్టబద్ధత లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల తీర్పుతో కాకుండా.. విధ్వంసం శక్తుల ద్వారా అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఇప్పటికి కూడా తనకు బెదిరింపు సందేశాలు వస్తున్నాయన్నారు. నిరసనకారులు తన నివాసాన్ని ధ్వంసం చేయడంతో ప్రస్తుతం గుండు ప్రాంతంలోని అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవుబా, అర్జు రాణా దేవుబా, రమేష్ లేఖక్ సహా ఇతర నాయకుల పాస్‌పోర్ట్‌లను నిలిపివేయాలని తన నేతృత్వంలోని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలని స్పష్టం చేశారు. ఇటీవల సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కిని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. కార్కి సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటును రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.

## నిజమైన జాతీయవాదులు
## నిన్నటి క్రికెట్ మ్యాచ్ చూడరు : సంజయ్ రౌత్




భారత్-పాకిస్థాన్ క్రికెట్ జట్ల మధ్య ఆదివారం రాత్రి జరిగిన ఆసియాకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో దేశ ప్రధాని, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా పలువురు ప్రముఖులు భారత క్రికెట్ జట్టుకు అభినందనలు తెలియజేశారు. కానీ కొందరు మాత్రం ఈ విజయంపై స్పందించలేదు. దాంతో భారత జట్టును అభినందించని వారిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. వారంతా పాకిస్థాన్ సపోర్టర్‌లు అని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. బీజేపీ పేరును ప్రస్తావించకుండానే విమర్శలు గుప్పించారు. నిజమైన జాతీయవాదులు అసలు నిన్నటి మ్యాచ్‌ను చూడనే చూడరని ఆయన వ్యాఖ్యానించారు. మోసిన్ నక్వీ చేతుల మీదుగా భారత క్రికెట్ జట్టు ట్రోఫీని స్వీకరించకపోవడం అనేది ఒక పెద్ద డ్రామా అని విమర్శించారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు 10 రోజుల క్రితం మోసిన్ నక్వీతో కరచాలనం చేసిన ఘటనకు సంబంధించిన వీడియోను తాను ఎక్స్ ఖాతాలో పోస్టు చేశానని చెప్పారు. అప్పుడు షేక్ హ్యాండ్ ఇచ్చి, ఇప్పుడు ట్రోఫీని నిరాకరించడం డ్రామా కాకపోతే మరేందని ప్రశ్నించారు. అసలు పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడేందుకు ఒప్పుకుని భారత్.. మనదేశపు సైన్యాన్ని, పహల్గామ్ మృతులను, మృతుల కుటుంబాలను అవమానించిందని రౌత్ వ్యాఖ్యానించారు. మ్యాచ్ ఆడటం ఎందుకు, ట్రోఫీని నిరాకరించడం ఎందుకు..? అని ఆయన ప్రశ్నించారు.

## మళ్లీ 'మెలోడీ' మూమెంట్:
## జార్జియా మెలోనీ ఆత్మకథకు మోదీ ముందుమాట




**దిల్లీ:** భారత్, ఇటలీ ప్రధానులు నరేంద్రమోదీ, జార్జియా మెలోనీ మంచి స్నేహితులు అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకొన్నప్పుడు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటుంటారు. ఈ స్నేహంతో మెలోనీ పుస్తకానికి మోదీ ముందుమాట రాశారు. I Am Giorgia — My Roots, My Principles పేరిట రాసిన మెలోనీ ఆత్మకథ ఇండియన్ ఎడిషన్‌ను త్వరలో మార్కెట్‌లోకి తీసుకురానున్నారు. దీనిని 'హర్ మన్‌కీ బాత్' అని అభివర్ణించిన ప్రధాని మోదీ.. ముందుమాట రాశారు. అది తనకు దక్కిన గొప్ప గౌరవం అని ఎక్స్ వేదికగా వెల్లడించారు. "పీఎం మెలోనీ జీవితం, నాయకత్వం కాలంతో సంబంధం లేని సత్యాలను మనకు గుర్తుచేస్తాయి. ఈ ఉత్తేజకర జీవిత చరిత్రకు భారత్‌లో మంచి ఆదరణ లభిస్తుంది" అని రాసుకొచ్చారు. సాంస్కృతిక వారసత్వం, సమానత్వంపై ఆమెకు అమితమైన విశ్వాసం ఉందని కొనియాడారు. ఎన్నో అంశాల్లో ఇరుదేశాల మధ్య సారుప్యతలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బుక్ అసలు వెర్షన్ 2021లోనే పబ్లిష్ అయి, బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది. అప్పుడు మెలోనీ విపక్షంలో ఉన్నారు. 2025, జూన్‌లో దీనిని అమెరికాలో విడుదల చేశారు. అప్పుడు దానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్ద కుమారుడు ముందుమాట రాశారు. ఈ పుస్తకంలో మెలోనీ తాను ఎదుర్కొన్న సవాళ్లు, ఎన్నికల ప్రచార సమయంలో గర్భిణిగా, అవివాహితురాలైన తల్లిగా ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావించారు. కాగా.. మోదీ, మెలోనీలు దిగిన ఫొటోలు ఎప్పుడూ నెట్టింట్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్న సంగతి తెలిసిందే. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్ 28' సదస్సు సందర్భంగా వీరిద్దరూ సెల్ఫీ తీసుకున్నారు. దీన్ని మెలోని ఎక్స్‌లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరి పేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్‌ట్యాగ్‌ను జత చేశారు. అప్పటినుంచి ఈ Melodi పదం ట్రెండ్ అయ్యింది. నాటి ఫొటోపై ప్రధాని మోదీ కూడా స్పందిస్తూ.. "స్నేహితుల్ని కలుసుకోవడం ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటుంది" అని బదులిచ్చారు. ఇటలీ, కెనడాలో జరిగిన జీ7 సదస్సుల్లోనూ వీరు దిగిన ఫొటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి.

## 'రాహుల్ ప్రాణాలకు ముప్పు'



**న్యూఢిల్లీ:** ఒక టెలివిజన్ చర్చా కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని, ఏబీవీపీ మాజీ నేత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, హెూంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఈ విధమైన వ్యాఖ్యలు చేసిన నేతపై వెంటనే చర్యలు తీసుకోకపోతే లోక్‌సభలో ప్రతిపక్ష నేతపై హింసకు పాల్పడినట్లు నిర్ధారణ అవుతుందని వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. ఆ లేఖలో కేసీ వేణుగోపాల్ ఆర్ఎస్ఎస్ విద్యార్థి విభాగం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ప్రింటు మహదేవ్ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై హత్యా బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. మహదేవ్ బీజేపీ ప్రతినిధి అని, ఒక మలయాళ ఛానెల్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో ఈ విధమైన వ్యాఖ్యలు చేశారన్నారు. రాహుల్ గాంధీని ఛాతీపై కాల్చి చంపాలని మహదేవ్ బహిరంగ ?ప్రకటన చేశారని, ఇది ఎంతమాత్రం నోరు జారడం కాదని, పొరపాటు, అతిశయోక్తి అంతకన్నా కాదన్నారు. ఇది ప్రతిపక్ష నేత, దేశంలోని అగ్ర రాజకీయ నాయకులలో ఒకరైన వ్యక్తికి ఎదురైన హత్యా బెదిరింపని వేణుగోపాల్ పేర్కొన్నారు. బీజేపీ అధికార ప్రతినిధి ఇలాంటి విషపూరిత మాటలు మాట్లాడటం చూస్తుంటే రాహుల్ గాంధీ ప్రాణాలకు ముప్పు ఏర్పడటమే కాకుండా, రాజ్యాంగం ప్రకారం ప్రతీ పౌరునికి ఇవ్వవలసిన ప్రాథమిక భద్రతా హామీలకు భంగం వాటిల్లినట్లు అవుతుందని వేణుగోపాల్ అన్నారు. కాగా రాహుల్ గాంధీ భద్రతను పర్యవేక్షిస్తున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) ఇటీవల రాహుల్ గాంధీ భద్రతకు ముప్పు ఉందని హెూంశాఖకు పలు లేఖలు రాసిందని వేణుగోపాల్ గుర్తు చేశారు. అలాగే సీఆర్‌పీఎఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రాసిన ఒక లేఖ అనుమానాస్పద పరిస్థితుల్లో మీడియాకు లీక్ అయ్యిందని అన్నారు. రాహుల్ గాంధీని తమ హక్కుల పరిరక్షకునిగా భావిస్తున్న లక్షలాది మంది భారతీయులు ఆయనకు ప్రాణహాని ఉందని తెలిసి, తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి ఎదురైన బెదిరింపు కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడి అని అన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య అని, అందుకే దీనిపై హెూంశాఖ త్వరగా, నిర్ణయాత్మకంగా, బహిరంగంగా చర్య తీసుకోవడంలో విఫలమైతే, ఈ చర్యకు సహకరించినట్లు అవుతుందని వేణుగోపాల్ పేర్కొన్నారు.

## కన్సల్టెంట్‌గా పనిచేశా..
## రూ.241 కోట్లు సంపాదించా



**పాట్నా:** ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిషోర్‌కు చెందిన జన్ సురాజ్ నిధుల గురించి బీజేపీ ఎంపీ సంజయ్ జైస్వాల్ ప్రశ్నించారు. షెల్ కంపెనీల ద్వారా ఆయన కోట్లు సేకరించారని ఆరోపించారు. 'నష్టాల్లో నడుస్తున్న కంపెనీలు ప్రశాంత్ కిషోర్‌కు మాత్రమే కోట్ల రూపాయలు ఎందుకు ఇస్తాయి? కాంగ్రెస్ పాలనలో (కేంద్రంలో) ప్రతి గ్రామస్తుడికి 'స్కామ్' అనే పదం తెలిసినట్లే, ప్రశాంత్ కిషోర్ ద్వారా రౌండ్-ట్రిప్పింగ్ అంటే ఏమిటో అందరికీ తెలుస్తుంది' అని అన్నారు. కాగా, ప్రశాంత్ కిషోర్ దీనిపై స్పందించారు. పార్టీ నిధులు పారదర్శకంగా, క్లీన్‌గా ఉన్నాయని తెలిపారు. పలు సంస్థలకు తాను కన్సల్టెంట్‌గా పనిచేసి మూడేళ్లలో రూ. 241 కోట్లు సంపాదించినట్లు తెలిపారు. 'నేను రూ.31 కోట్లు జీఎస్టీగా, రూ.20 కోట్లు ఆదాయపు పన్నుగా చెల్లించా. రూ. 98 కోట్లు చెక్ చెల్లింపు ద్వారా జన్ సురాజ్‌కు విరాళంగా ఇచ్చా' అని అన్నారు. పార్టీ ఖాతాలకు చెల్లింపులన్నీ చెక్కుల ద్వారా జరిగాయని తెలిపారు. ఇతర వనరుల నుంచి కూడా విరాళాలు అందినట్లు చెప్పారు. నిధుల సేకరణలో ఎలాంటి అవకతవకలు జరుగలేదని అన్నారు. మరోవైపు సొంత రాష్ట్రమైన బీహార్‌ను మార్చాలన్న లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు ప్రశాంత్ కిషోర్ తెలిపారు. 'నేను డబ్బు సంపాదించడానికి బీహార్ రాలేదు. నా దగ్గర ఉన్న ప్రతి రూపాయి ప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్నది. ఈ వ్యవస్థ మారే వరకు పదేళ్ల పాటు నేను బీహార్‌లోనే ఉంటా' అని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తన పార్టీ పోటీ చేస్తుందని ఇప్పటికే ఆయన స్పష్టం చేశారు.

## రాజీనామాలు చేయకపోతే తొలగింపులే

అమెరికాలో లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు మంగళవారం రాజీనామా చేస్తున్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనకు వచ్చిన వెంటనే ప్రభుత్వ రంగంలో భారీగా ఉద్యోగుల తగ్గింపునకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగాల నుంచి తప్పుకొనే ఉద్యోగులకు ట్రంప్ సర్కారు స్వచ్ఛంద రాజీనామాల కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఈ రాజీనామా కార్యక్రమంలో భాగంగా లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు రాజీనామాలకు సిద్ధమయ్యారు. దీనికి మంగళవారం తుది గడువు కావడంతో అంగీకరించిన వారందరూ ఆ రోజున రాజీనామా చేస్తారని భావిస్తున్నారు. ఒకవేళ ఉద్యోగులు స్వచ్ఛందంగా రాజీనామాలు చేయకపోతే పెద్ద ఎత్తున తొలగింపు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఫెడరల్ ఏజెన్సీలను వైట్‌హౌస్ ఆదేశించింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రభుత్వ రంగంలో అత్యంత భారీ సంఖ్యలో నిష్క్రమణలు ఇవే కావడం గమనార్హం. కాగా చెప్పినట్లు రాజీనామా చేసిన ఉద్యోగులకు ఎనిమిది నెలలపాటు అడ్మినిస్ట్రేటివ్ లీవ్ ఇచ్చి ఆ ఎనిమిది నెలల కాలానికి వేతనాలు, ఇతర ప్రయోజాలు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇందు కోసం ప్రభుత్వానికి 14.8 బిలియన్ డాలర్లు ఖర్చు కానుంది. అయితే ఉద్యోగుల తగ్గింపుతో దీర్ఘకాలికంగా ఏటా 28 బిలియన్ డాలర్లు ప్రభుత్వానికి ఆదా అవుతాయని అధికారులు చెబుతున్నారు.

## ఈసీ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ
## కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం




ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణను వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ ఇవాళ ఏకగ్రీవ తీర్మానం చేసింది. కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్న క్రమంలో.. ఆ రాష్ట్రంలోని అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు తెలిపింది. దాంతో తీర్మానం ఏకగ్రీవంగా సభ ఆమోదం పొందింది. ఈ సందర్భంగా తీర్మానంలో సవరణల కోసం ఎమ్మెల్యే షంసుద్దీన్ చేసిన రెండు ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. మిగతా సవరణల ప్రతిపాదనలను స్పీకర్ తోసిపుచ్చారు. ఎన్నికల జాబితాలో 'ప్రత్యేక అత్యవసర సవరణ' అనేది దేశంలో 'నేషనల్ పాపులర్ రిజిస్టర్ అమలుకు వెనుక ద్వారం లాంటిదని తీర్మానంలో పేర్కొన్నారు. కాగా కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడ్డాయని, ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అధికార బీజేపీకి లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తోందని దేశంలోని విపక్ష పార్టీల నేతలు విమర్శిస్తున్నారు.

# ప్రకృతి పరువంతో బతుకమ్మ వేడుకలు

**అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు..**
**తెలంగాణ అస్తిత్వం..ప్రకృతి పరువం..సద్దుల బతుకమ్మ..**
**బతుకమ్మ పాటలతో మారుమ్రోగిన బతుకమ్మ ఘాట్లు**

**మందమర్రి సెప్టెంబర్29(సూర్యరేఖ)** తెలంగాణ అస్తిత్వంతో ప్రపంచంలోనే ప్రత్యేకతను సంతరించుకున్న ప్రకృతి పరువం బతుకమ్మ సంబురాలు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై సర్వాంగ సుందరంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్లలో తొమ్మిది రోజులపాటు కొనసాగిన సంబరాలు సోమవారం సద్దుల బతుకమ్మతో మహిళల పూల జాతర ముగిసింది.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు,జీవన విధానంతో ముడిపడిన బతుకమ్మ పండుగ సంబరాలు ధనిక, పేద అనే భేదం లేకుండా తెలంగాణ ఆడపడుచుల కళలకు సాంస్కృతిక వారసత్వానికి అద్దం పట్టిన సద్దుల బతుకమ్మ సంబరాలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య వేడుకను ఘనంగా నిర్వహించారు.ప్రాచీన చరిత్ర మానవ సంబంధాలు,కుటుంబ సంబంధాలపై సమస్య వస్తే దానిని ఐక్యంగా ఎలా సాధించుకోవాలో పాటల్లో తెలియజేశారు.






బతుకమ్మ పండుగ అంటేనే తెలంగాణలో ప్రత్యేకత సంతరించుకుంటుంది. కుటుంబ సభ్యులు అంతా కలిసి గునుగు,తంగేడు పువ్వు చామంతి బంతి పట్టుకుచ్చులు నందివర్ధనం గులాబీ పూలు తామర పువ్వులను పెద్ద బతుకమ్మతో పాటు ఇంట్లో ఎందరో ఆడపిల్లలు ఉంటే అన్ని చిన్న బతుకమ్మలు కూడా పేర్చడం ఆనవాయితీగా పేర్చి,సద్దుల బతుకమ్మ రోజున 9 రకాల సద్దులను తయారు చేసి,సత్తు పిండి, నువ్వుల పిండి,పల్లీల పిండి,బియ్యం పిండి,పెసర పిండి,మినప పిండి,కొబ్బరి పులిహోర దద్దోజనంతో పాటు సీతాఫలం లను నైవేద్యంగా పెట్టి గౌరమ్మకు పూజిస్తారు.వీటిని బతుకమ్మ ఆడుకునే ప్రాంతానికి తీసుకొని వెళ్లి బతుకమ్మ నిమజ్జనం తర్వాత ఇచ్చుకో వాయనం పుచ్చుకో వాయనం అంటూ తాము తెచ్చిన సన్నిహితులతో సత్తును పంచుకున్నారు.

# మోగిన నగారా

**హైదరాబాద్ :** తెలంగాణలో స్థానిక ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. పంచాయతీరాజ్‌శాఖ నుంచి రిజర్వేషన్ల సమాచారం అందడంతో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయింది. హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలకు న్యాయపరమైన ఆటంకాలు లేకుండా విస్తృతస్థాయిలో చర్చించిన తరువాత సోమవారం నాడు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. 31 జిల్లాలు, 565 మండలాలలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. 5749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎంపీటీసీలకు 15302 , 31 వేల 377 పోలింగ్ బూత్ లు ఏర్పాటు, 12733 గ్రామ సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేశారు.




**అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్**

రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే విధంగా మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నామని ఎన్నికల కమిషనర్ తెలిపారు. మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 9వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలవుతుంది. అదేరోజు నామినేషన్లు ప్రారంభం అవుతాయని ఈసీ తెలిపారు. మొత్తం 5 ఫేజ్ లుగా ఎన్నికలు జరుగుతాయి. అక్టోబర్ 23న ఎన్నికలు, రెండో ఫేజ్ 27న ఎన్నికలు నిర్వహించనున్నారు.

**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల, ముఖ్యమైన తేదీలివే**

**3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు**

గ్రామ పంచాయతీలకు ఫేజ్ 1 అక్టోబర్ 17న నామినేషన్లు ప్రారంభం కాగా, ఎన్నికలు అక్టోబర్ 31న జరగనున్నాయి. అదే రోజు ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. రెండో ఫేజ్ 21న నామినేషన్లు ప్రారంభం కాగా, నవంబర్ 4న ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలు వెల్లడిస్తారు. మూడో ఫేజ్ అక్టోబర్ 25న నామినేషన్లు మొదలుకాగా, నవంబర్ 8న ఎన్నికలు నిర్వహించి, ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. నవంబర్ 11న ఎన్నికల ప్రక్రియ ముగియనుందని ఈసీ తెలిపారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 1
అక్టోబర్ 9 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 9 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 11 – నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 12 – నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 15 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 23 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు తొలివిడత ఎన్నికలు
నవంబర్ 11 – ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 2
అక్టోబర్ 13 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 13 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 15 – నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 16 – నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 19 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 27 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు రెండో విడత ఎన్నికలు
నవంబర్ 11 – ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 1
అక్టోబర్ 17 – గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 17 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 19 – నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 20 – నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 23 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 23 – సర్పంచ్ స్థానాలకు అభ్యర్థుల జాబితా
అక్టోబర్ 31 – ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 2
అక్టోబర్ 21 – గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 21 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 23 – నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 24 – నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 27 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 27 – సర్పంచ్ ఎన్నికలు రెండో విడత అభ్యర్థుల జాబితా
**నవంబర్ 4 – ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన**

**గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 3**
అక్టోబర్ 25 – గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 25 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 27 – నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 28 – నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 31 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 31 – సర్పంచ్ ఎన్నికలు మూడో విడత అభ్యర్థుల జాబితా
నవంబర్ 8 – ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

# ఆ ఉద్యోగాల్లో 66 శాతం మంది వారే!

తెలంగాణ గ్రూప్ 1 ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. నోటిఫికేషన్ విడుదల చేసిన 14 నెలలోపే ఫలితాలను విడుదల చేసి రికార్డు నెలకొల్పింది తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్. 562 మంది గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాడు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాలు అందజేశారు. ఈసారి ఫలితాల్లో మహిళలు గణనీయమైన పురోగతి సాధించడం విశేషం. జనరల్ మెరిట్ టాప్ -10లో ఆరుగురు మహిళలు ఉన్నారు. ఇక టాప్-50లో 25 మంది, టాప్-100లో 41 మంది మహిళలు ఉన్నారు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళా ప్రాతినిధ్యం పెరుగుతూ వస్తోందని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ వాణిజ్య పన్నుల విభాగంలో మహిళా అధికారుల సంఖ్య బాగా పెరుగుతోంది. తాజాగా వెల్లడైన గ్రూప్-1 ఫలితాల ఆధారంగా కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు కొత్తగా కేటాయించిన ఉద్యోగుల్లో 66 శాతం మంది మహిళలు ఉన్నారు. శిక్షణ పూర్తైన తర్వాత కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్లుగా జీఎస్టీ సంబంధిత వ్యవహారాలను వీరు పర్యవేక్షిస్తారు.

**48 మందిలో 31 మంది వారే!**

తెలంగాణ వాణిజ్య పన్నుల విభాగంలో ప్రస్తుతం 8 మంది మహిళా కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్లు ఉన్నారు. గత కొన్నేళ్లుగా ఈ డిపార్ట్‌మెంట్‌లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతోందని సీనియర్ అధికారి కె. హరిత తెలిపారు. 1990 ప్రాంతంలో తన బ్యాచ్‌లో తానొక్కరే మహిళా సీటీవోగా ఉన్నానని గుర్తు చేసుకున్నారామె. తాజాగా ప్రభుత్వం 48 మందిని సీటీవోలుగా నియమించగా, వీరిలో 31 మంది మహిళలు ఉండటం విశేషం.



**కీలక పోస్టుల్లో 24 మంది**

కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో అదనపు కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్ల సహా 34 కీలక పోస్టులు ఉన్నాయి. వీటిల్లో 24 మహిళలు ఉన్నారు. 1996లో 8 మంది మహిళలు ఈ విభాగంలో చేరారు. అప్పటి నుంచి క్రమంగా మహిళా ఉన్నతోద్యోగుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత చాలా మంది అధికారులు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోయారు. వీరిలో ఎక్కువ మంది పురుషులు ఉన్నారు. దీంతో తెలంగాణ వాణిజ్య విభాగంలో మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుని తమదైన ముద్ర వేయడానికి అవకాశాలు ఏర్పడ్డాయి. కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే వారికి మెరుగైన విశ్లేషణాత్మక నైపుణ్యాలు అవసరమని సీనియర్ మహిళా అధికారి ఒకరు అన్నారు. వాణిజ్య పన్నులకు సంబంధించిన నియమ నిబంధనలు తరచు మారుతుంటాయని, దానికి అనుగుణంగా ఉద్యోగులు అప్‌డేట్ కావాల్సి ఉంటుందని వివరించారు. ఉద్యోగ, వ్యక్తిగత జీవితాన్ని బాలెన్స్ చేసేవిధంగా ఉండడం వల్లే ఎక్కువ మంది మహిళలు ఈ వాతావరణంలో పనిచేయడానికి ఇష్టపడుతున్నారని వెల్లడించారు. గతంలో వాణిజ్య పన్ను శాఖ కమిషనర్లుగా పనిచేసిన టికె శ్రీదేవి, నీతు ప్రసాద్ (%ీవవవ్బ ాతీుయిుఎ%) వంటి అధికారులు మహిళా శక్తిని చాటిచెప్పారు. సాంప్రదాయకంగా పురుషులు ఆధిపత్యం చెలాయించే ఉన్నత ఉద్యోగాల్లోనూ మహిళలు రాణిస్తున్నారని చెప్పడానికి వాణిజ్య పన్నుల విభాగం నిదర్శనంగా నిలుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## బాకీ కార్డుతో రేవంత్ సర్కార్‌ను భరతం పడతాం

-మొదటిపేజీ తరువాయి

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేదని, నేడు మళ్లీ అవే రోజులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కోసం క్యూలైన్లలో చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపీనాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటిచెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్లు అలుపెరగని పోరాటం చేసి సాధించుకున్న రాష్ట్రాన్ని, పదేళ్ల పాలనలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.

## స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం

**హైదరాబాద్ :** స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం భట్టి విక్రమార్కడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల మనసు గెలుచుకున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలు దెబ్బతిన్నాయని విమర్శిస్తూ, వాటిని సరిచేస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించామన్నారు. 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, బోనస్, ఇళ్లు, ఉచిత బియ్యం పంపిణీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, వడ్డీలేని రుణాలు వంటి పథకాలను వివరించారు.

## తెలంగాణ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు..



-మొదటిపేజీ తరువాయి

చేసుకుంది. అతిపెద్ద జానపద నృత్యంగా తెలంగాణ బతుకమ్మ ఒక గిన్నిస్ రికార్డు సాధించింది. మరో రికార్డుగా 66.5 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ ఒకేసారి 1,354 మంది మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆడి మరో గిన్నిస్ రికార్డు క్రియేట్ చేశారు. ఈ మేరకు తెలంగాణ బతుకమ్మ వేడుకకు 2 గిన్నిస్ రికార్డులు దక్కాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది. పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటించారు. ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా మహా బతుకమ్మ కార్యక్రమం కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ మేరకు అధికారుల అంచనాలను మించి మహా బత్తుకమ్మ రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పామన్నారు. బతుకమ్మ అంటే విమలక్క, విమలక్క అంటే బతుకమ్మ అని వ్యాఖ్యానించారు. బతుకమ్మ గిన్నిస్ బుక్ రికార్డ్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఆడబిడ్డలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. గల్లి నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని తెలంగాణ మహిళలు చాటారని మంత్రి సీతక్క అన్నారు. మహిళలు ఏరంగంలోనైనా ముందడుగు వేస్తారని, రెండు నెలల కృషితో కార్యక్రమం విజయవంతమైందని చెప్పారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని, పూలను పూజించే గొప్ప సంస్కృతికి తెలంగాణ నెలవు అని పేర్కొన్నారు. కష్టసుఖాలను పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండగ నిదర్శనమని చెప్పారు. ప్రకృతి పరిరక్షణకు ప్రజాప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

## సరస్ మేళా.. గ్రామీణ స్ఫూర్తికి అద్దం పడుతోంది: గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ




**హైదరాబాద్:** శిల్పారామం పక్కన ఉన్న 'ఇందిరా మహిళా శక్తి బజార్'లో కొనసాగుతున్న సరస్ మేళాను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడున్న స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. "మహిళా స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టాళ్లు బాగున్నాయి. గ్రామీణ ప్రాంతాల స్ఫూర్తి, మార్కెటింగ్ ఇన్నోవేషన్‌కు ఈ మేళా అద్దం పడుతోంది. 20కిపైగా రాష్ట్రాల ప్రతినిధులు ఏర్పాటు చేసిన 150కిపైగా స్టాళ్లు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయి. తెలంగాణలోని నకాశీ చిత్రకళ నుంచి ఒడిశా పట్టచిత్రాల వరకు అన్నీ ఇక్కడ లభిస్తున్నాయి. మేళాను చక్కగా నిర్వహిస్తున్నారు. 'ఇందిరా మహిళా శక్తి' నినాదం ద్వారా 65 లక్షల మంది మహిళలు సంఘటితమవుతున్నారు. తెలంగాణలో మహిళా సాధికారత అనేది ఉద్యమంలా ముందుకు సాగడం సంతోషంగా ఉంది. నేను గతంలో పోచంపల్లిని సందర్శించాను. అక్కడ లభించేవి కేవలం చీరలు, దుస్తులే కావు.. తెలంగాణ చరిత్ర సంస్కృతి" అని గవర్నర్ పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చి స్టాళ్లు ఏర్పాటు చేసిన నిర్వాహకులను గవర్నర్ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అంతకుముందు మంత్రి సీతక్క గవర్నర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. మహిళా కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక సద్దుల బతుకమ్మ





ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కొల్చారం,సెప్టెంబర్ 29(సూర్యరేఖ)**సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ అని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అన్నారు సోమవారం గోమారం గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే వివిధ రకాల పూలతో గుత్తులుగా పేర్చి బతుకమ్మను తయారు చేశారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రపంచంలో ఎక్కడైనా దేవతల్ని పూలతో పూజించడం ఆనవాయితీగా వస్తె..మన తెలంగాణాలో మాత్రం పూలనే దేవతగా భావించి పూజించే గొప్ప సంస్కృతి అన్నారు,బతుకమ్మ పండుగ కుల మత వర్గ భేదాలు లేకుండా పది రోజుల పాటు జరుపుకునే వార్షిక తెలంగాణాలో అతి పెద్ద పండుగ అని చెప్పారు,సెప్టెంబర్ నుండి అక్టోబర్ వరకు జరుపుకునే ఈ పండుగ సమయం నవరాత్రి పండుగతో సమానంగా ఉంటుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు చంద్రాగౌడ్,బిక్షపతి రెడ్డి నర్సింహారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,శశిధర్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,రాకేష్ రెడ్డి,కుంట లక్ష్మణ్,సమీర్ సాకేత్ సుశాంత్,భరత్ సింహా రెడ్డి,సుశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలు..





**జల్ పల్లి,సెప్టెంబర్29(సూర్యరేఖ)** జల్ పల్లి మున్సిపాలిటీ సబితాఇంద్రారెడ్డి కాలనీలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.సబితాఇంద్రారెడ్డి కాలనీ, శివాలయం దేవస్థాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారి సన్నిధిలో ఆదివారం ఉదయం చండీ హెూమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ హెూమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శివాలయం దేవస్థాన కమిటీ సభ్యులు వి.రాజేందర్ నేత,కే. సంతోష్ రెడ్డి, వి.ప్రభాకర్ చారి,శ్రీకాంత్ చారి, చంద్రకాంత్ సంజు బాలకృష్ణ సైదులు కిషన్ మహిళ సభ్యులు సుజాత యశోద కల్పన నాగరాణి విజయలక్ష్మి జ్యోతి తదితరులు అమ్మవారి సేవకు సహకరించారు.

## పవిత్రమైన పండగల వేళ ఎలక్షన్ ట్రైనింగ్ క్యాంపులు తగదు

**రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని తప్పు పట్టిన విశ్వహిందూ పరిషత్**

**ఏ హిందూ వ్యతిరేక చర్య అని ఆరోపణ**

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయ, ఉద్యోగులందరినీ ట్రైనింగ్ క్యాంపులకు రావాలని ఆగమేఘాలపై ఆదేశాలు జారీ చేయడం సరైన నిర్ణయం కాదని విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 29వ తేదీన మూల నక్షత్రం, అమ్మవారికి పవిత్రమైనటువంటి శుభదినం కావడం ... అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అధికారిక పండుగ అయిన బతుకమ్మ సంబరాలు జరుగుతున్న శుభ సందర్భంగా వాటన్నిటిని రద్దు చేసుకొని ట్రైనింగుకు రావాలని ఆదేశాలు జారీ చేయడం తగదని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఎలక్షన్ కమిషన్ తీరును తప్పుపట్టారు. ఇది హిందూ వ్యతిరేక చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్షన్లు నిర్వహించుకోవాల్సిందేనని, అయితే పండగ తర్వాత వారికి ట్రైనింగ్ ఇస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఉద్యోగులు, మహిళలు అందరు కూడా సెలవుల రీత్యా వారి వారి స్వగ్రామాలకు వెళ్లారని అన్నారు. బంధుమిత్రులతో కుటుంబమంతా సంతోషంగా పండగలు చేసుకునే మూడ్ (ఆలోచన) లో ఉన్నారని చెప్పారు.

## బదిలీపై వెళ్లిన డీసీపీ చింతమనేని శ్రీనివాస్,ను సన్మానించిన బీజేపీ నాయకులు

**రాజేంద్రనగర్,సెప్టెంబర్29(సూర్యరేఖ)**
రాజేంద్రనగర్ డీసీపీగా బాధ్యతలు నిర్వహించిన చింతమనేని శ్రీనివాస్ అనేక సేవలను అందించారని బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి అన్నారు.బదిలీపై వెళుతున్న సందర్భంగా చింతమనేని శ్రీనివాస్ ను బీజేపీ నాయకులు సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిత్యం అందరికీ అందుబాటులో ఉంటూ వినాయక చవితి ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమాలు,దసరా పండుగ దుర్గామాత అమ్మవారి నిమజ్జన కార్యక్రమాలు అన్ని పండుగలు,అన్ని కార్యక్రమాలు శాంతియుతంగా జరిగేందుకు నిత్యం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నారని గుర్తుచేశారు. ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా తమ కర్తవ్యాలను బాధ్యతలు సమర్థవంతముగా




నిర్వహించారని కొనియాడారు.అంతేకాకుండా నూతన డిసిపిగా పదవీ బాధ్యతలు చేపట్టిన యోగేష్ గౌతమ్ కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు డి.సత్యనారాయణ ముదిరాజ్,రంగారెడ్డి జిల్లా మన్ కీబాత్ కోకన్వీనర్ సాబాద విజయ్ కుమార్ మీడియా మిత్రులు యం.బాలు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఉత్సవాలకు పెద్ద తాళ్లకుంట సిద్ధం



ప్రణవభక్త సమాజం సభ్యులు

**రాజేంద్రనగర్,సెప్టెంబర్29(సూర్యరేఖ)**బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని బతుకమ్మ ఉత్సవాలకు హైదర్ గూడ పెద్ద తాళ్లకుంటను సిద్ధం చేసినట్లు శ్రీప్రణవ భక్త సమాజం సభ్యులు తెలిపారు. మంగళవారం హైదర్ గూడ బతుకమ్మ కుంట పెద్ద తాళ్లకుంటలో శ్రీప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో జరగబోయే బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను,ఉత్సవాల ఏర్పాట్లను శ్రీప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మోంద్ర నర్సింహా,ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్,ఉపాధ్యక్షులు బర్ల మల్లారెడ్డి,కార్యదర్శి కొండమీది హరినాథ్,ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి,మోంద్ర కొమురయ్య కార్యదర్శి సాబాద విజయ్ కుమార్ బీట్కూరి సతీష్,సులిగే శ్రీనివాస్,వర్క్ ఇన్స్పెక్టర్ రాజు,కొంగళ్ళ శ్రీనివాస్,నాగరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.బతుకమ్మల నిమజ్జనం సమయంలో భక్తులకు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు శానిటేషన్ సిబ్బంది,స్ట్రీట్ లైట్స్ అధికారులు తగినన్ని లైట్లు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను చేయాలని కోరారు.ఈ సందర్భంగా భక్తులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## శక్తి స్వరూపిణి దుర్గాదేవి..

దుర్గామాత పూజలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి



**జల్ పల్లి,సెప్టెంబర్29(సూర్యరేఖ)**తొమ్మిది రోజులు,తొమ్మిది అవతారాలలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి శక్తి స్వరూపిణి అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయకమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన కనకదుర్గ అమ్మవారిని సోమవారం దేప భాస్కర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భక్తులు ఆదిపరాశక్తి అమ్మవారికి తొమ్మిది అవతారాలలో, తొమ్మిది రోజులు ఎంతో భక్తితో పూజలు నిర్వహిస్తారని అన్నారు.ఆ దుర్గాదేవి అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి,రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్ నేత,గడ్డి అన్నరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు బొడ్డుపల్లి మహేందర్,పగడాల ఎల్లయ్య లింగస్వామి సాయికుమార్ శ్యాంసుందర్ దుర్గాప్రసాద్ శ్రీనివాస్ అన్నపూర్ణ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీరాంహరన్ అపార్ట్మెంట్లో ఘనంగా సద్దుల బతుకమ్మ కన్నుల పండుగ..




**రాజేంద్రనగర్,సెప్టెంబర్29(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో సద్దుల బతుకమ్మ కన్నుల పండుగ జరిగింది.కొన్ని ప్రాంతాలలో సద్దుల బతుకమ్మ ఉత్సవం సోమవారం నిర్వహించారు. అత్తాపూర్ డివిజన్లోని లక్ష్మీరాంహరన్ అపార్ట్మెంట్లో సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ, దాండియా ఉత్సవాలు కోలాహలంగా జరిగాయి.ఈ ఉత్సవంలో మహిళలు,పురుషులు,పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ సాంప్రదాయంలో బతుకమ్మ ఉత్తరాది సంప్రదాయంతో దాండియా మినీ ఇండియా సంస్కృతిని తలపించింది.

## అమ్మవారి పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు



**జల్ పల్లి,సెప్టెంబర్29(సూర్యరేఖ)**జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామకాలనీలో యంగ్ ఇండియన్స్ యూత్ అసోసియేషన్ వారు ప్రతిష్టించిన అమ్మవారిని మాజీ ఎంపిటిసి కపిల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్,లు దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా యంగ్ ఇండియన్స్ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించి,అమ్మవారి జ్ఞాపికను అందజేశారు.

## అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన సోమ శ్రీనివాస్ గుప్త



**రాజేంద్రనగర్,సెప్టెంబర్29 (సూర్యరేఖ)** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని మాజీ కౌన్సిలర్ సోమ శ్రీనివాస్ గుప్త అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ శ్రీపోచమ్మతల్లి దేవాలయంలో సరస్వతి మాత అలంకారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు.ఈ కార్యక్రమానికి హాజరైన సోమ శ్రీనివాస్ గుప్త పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అక్షర అభ్యాసం నిర్వహించారు. అంతేకాకుండా విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు,పలకలను అందజేశారు ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ...అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్,మల్లేష్, పోతురాజు సందుల హనుమంత్,చెన్న వెంకటేష్ కిషోర్ సందీప్ భరత్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వారికీ పూజలు నిర్వహించిన దేవర వంశీని ఘనంగా సన్మానించిన కార్వాన్ ధార్మిక్ ఉత్సవ్ సమితి




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్29(సూర్యరేఖ)** కార్వాన్ ధార్మిక్ ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో నిర్వహించిన కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా యువనాయకుడు భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి,అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరశ్రీనివాస్,రాధాకృష్ణ, సందేశ్ యాదవ్ దేవానంద్,రాచకొండ అనిల్ సాగర్,ఆకుల శివకుమార్ యాదవ్,కార్వాన్ ధార్మిక్ ఉత్సవ్ సమితి కమిటీ సభ్యులు పంబి శ్రీనివాస్, గోవింద్ చారి,మురళి కృష్ణగౌడ్,మహేష్ ముదిరాజ్ జవహర్ కామ్లెకర్,అంతారం రాజు అమిత్ కుమార్ శైలెందర్ సింగ్,దీపక్ రాజ్ సాయినాథ్ గంజి రఘునాథ్,బాబు సాగర్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ శాఖ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ గా పద్మ దేశాయ్ నియామకం..



**ఉప్పల్,సెప్టెంబర్ 29 (సూర్యరేఖ)** ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓయూ తార్నాక ప్రాంతానికి చెందిన పద్మదేశయ్ ని తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగంకి వైస్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పద్మ దేశాయ్ పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ...నా మీద నమ్మకం ఉంచి,నన్ను రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ గా నియమించిన చైర్మన్ మాధవ్,నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండలకు ధన్యవాదాలు తెలియజేశారు.నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని బాధితులకు అండదండగా ఉంటానని పేర్కొన్నారు.బాధితులకు న్యాయం లభించే లాగా పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.మా హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరపున,మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు.పదవి స్వీకరించిన పద్మ దేశాయ్ కు సంస్థ సభ్యులు,పుర ప్రముఖులు శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేశారు.

# మూసి వరద భాదితులకు ప్రభుత్వ సహాయం ఎక్కడ..?

**కేసీఆర్ హయాంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే స్పందించేది.**
**ఠాకూర్ జీవన్ సింగ్.**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్29(సూర్యరేఖ)** మూసి వరద భాదితులకు ప్రభుత్వ సహాయం అందించడంలో పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైనదని కేసీఆర్ హయాంలో ప్రకృతి ఉపద్రవాలకు వెంటనే స్పందిచి నిధులు విడుదల చేసేదని,కాంగ్రెస్ మోదు నిద్రలో ఉందని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఠాకూర్ జీవన్ సింగ్ మాట్లాడుతూ.. మూసీ ప్రవాహం మునుపెన్నడూ లేని విధంగా ఆకస్మికంగా వరదలు రావడంతో మూసి ప్రవాహ ఉద్ధృతికి కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని రాందేవ్ గూడ,లంగర్ హౌస్,మొగలక నాలా రాంసింగ్ పురా కార్వాన్ సబ్జిమండి జియాగూడ పురానాపూల్ ప్రాంతాల మూసి పరివాహక బస్తీలు,పలు ఆలయాలు నీట మునిగి బురద మాయమైందన్నారు.పేదల ఇండ్లలోకి రాత్రి ఒక్కసారిగా వరద చేరడంతో కట్టుబట్టలతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బయటకు పరుగులు తీశారన్నారు.ఇండ్లళ్ళు బురద కూరుకుపోయి బియ్యం,పప్పులు,నూనెలు తదితర నిత్యావసరకులైన సరుకులు పూర్తిగా నీటమునిగి పాడైపోయాని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ కంటితుడుపు చర్యలకు విసిగిన ప్రజలుఇండ్లల్లో, ఆలయాలలో బురదను స్వయంగా తొలగించుకుంటున్నారని అన్నారు.మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించి ఇండ్లలోకి నీరు చేరి నష్టపోయిన వారికి అండగా ఉంటూ ఆయా ప్రాంతాల్లోని 1500 బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి,మంత్రులు మొద్దు నిద్రవిడి భాదిత కుటుంబాలకు నిత్యావసర సరకులు,ఆర్థిక సహాయం తక్షణం అందజేసి ఆదుకోవాలని ఠాకూర్ జీవన్ సింగ్ డిమాండ్ చేశారు.

# చిల్కానగర్ డివిజన్లో సద్దుల బతుకమ్మకు భారీ ఏర్పాట్లు

**కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్**
**సద్దుల బతుకమ్మకు అన్ని ఏర్పాట్లు పూర్తి.. కార్పొరేటర్ బన్నాల**



**ఉప్పల్,సెప్టెంబర్29(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలోనీ బతుకమ్మ పార్కులో సద్దుల బతుకమ్మకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ ఎంసి హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం కార్పొరేటర్ గీతాప్రవీణ్ మాట్లాడుతూ...బ్యాంక్ కాలనీ బతుకమ్మ పార్కులో ప్రజలకు సద్దుల బతుకమ్మకు అన్ని ఏర్పాట్లు చేశామని,సంపుకు మరియు విగ్రహాలకు నూతన పెయింటింగ్,ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ద్వారా లైట్స్ అదేవిధంగా సంపులలో నీళ్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.బీరప్ప గడ్డ నుండి చుట్టుపక్కల 25 కాలనీల ప్రజలు బతుకమ్మ సంబరాలు పెద్ద ఎత్తున పార్కులో జరుగుతాయని తెలిపారు.కార్యక్రమంలో డి.ఈ. వెన్నెలగౌడ్,ఏ.ఈ.రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ హార్టికల్చర్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ బాలు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఉద్యమ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,మాస శేఖర్,బంటి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అన్నదానం,క్రీడాకారులకు భోజనం,సేవా కార్యక్రమాలు

**బిజెపి నాయకురాలు న్యాయవాది నల్లుల సంగీత**

**బెల్లంపల్లి,సెప్టెంబర్ 29(సూర్యరేఖ)** బెల్లంపల్లి టూగ్రౌండ్లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో అడ్వకేట్,బిజెపి నాయకురాలు నల్లుల సంగీత ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేశారు.అదే విధంగా కాంట చౌరస్తాలో సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రజలకు స్వయంగా ఆహారం అందించి సేవాభావం చూపారు.ప్రతి పండుగ ప్రతి శుభకార్యం,ప్రతి సామాజిక కార్యక్రమంలో బీదవారికి ఉచితంగా అన్నదానం చేస్తూ ముందుండే నల్లుల సంగీతపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.మోడీ ఆలోచనలకు అనుగుణంగా ప్రజా సేవ చేస్తూ పెద్ద నాయకురాలిగా ఎదగాలని స్థానికులు అభిలాష వ్యక్తం చేస్తున్నారు.




## దుర్గమాతకి ప్రత్యేక పూజలు చేసిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్29(సూర్యరేఖ)** కార్వాన్ మరాఠా బస్తీ ప్రాంతంలో గల మహిమాన్విత తుల్జాభవాని ఆలయంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గమాత మండపానికి ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారి కృపకు పాత్రులైనారు.ఈ సందర్భంగా తుల్జాభవాని ఆలయ చైర్మన్ పరమేష్ తాండేకర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్ యాదవ్ రవీందర్,ల బృందం మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అమ్మవారి సేవకులు మోహన్ రాజు గులాబ్ భాయి మాలతి భాయ్ లలితాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత స్వాములకు బిక్ష ఏర్పాటు..



**నిజాంపేట,సెప్టెంబర్29(సూర్యరేఖ)** మండల కేంద్రంలో దుర్గామాత దీక్ష తీసుకున్న స్వాములకు సోమవారం గ్రామానికి చెందిన గందె లింగమూర్తి లత,స్వగృహంలో అన్నదాన బీక్షను స్వాములకు అందించారు.దుర్గమాత స్వాములకు అన్న బిక్షను అందించిన కుటుంబానికి దుర్గమ్మ అనుగ్రహం ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు తుమ్మలి రమేష్,కోశాధికారి బజార్ చిన్న తిరుమల్ గౌడ్, సదాశివలింగం రంజిత్ గౌడ్,నాయిని లక్ష్మణ్,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,కొండేరు ప్రభాకర్ చీకోటి వెంకటేశం, చంద్రకాంత్ గౌడ్,నవీన్,శివ,విగ్నేష్,ప్రశాంత్,జీపి స్వామి దుర్గామాత స్వాములు,తదితరులు పాల్గొన్నారు.

## చదువులతల్లి సరస్వతి దేవి రూపంలో శ్రీదుర్గామాత..




**నిజాంపేట,సెప్టెంబర్29(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శ్రీదుర్గామాత ఉత్సవ కమిటీ21వ వార్షికోత్సవం సందర్భంగా 8వ రోజు దుర్గమ్మ వారు చదువుతల్లి సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణశాస్త్రి మాట్లాడుతూ... జగజ్జనని దుర్గమ్మ వారు సరస్వతి దేవి రూపంలో దర్శన భాగ్యం కల్పించారని,ఐదు సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టామన్నారు.ఆసరస్వతి దేవి కృపతో గ్రామంలోని విద్యార్థులందరూ మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. అనంతరం గ్రామస్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీదుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు చల్మేటి నాగరాజు,ఉపాధ్యక్షులు తమ్మలి రమేష్,కోశాధికారి తిరుమల్ గౌడ్,చీకోటి వెంకటేశం,నాయిని వెంకటేశం కానిస్టే బుల్ రాజురాథోడ్,మాసూల నాగరాజు కరుణాకర్ సంజీవ్,చంద్రకాంత్ గౌడ్, జాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో దసరా సెలవు మార్పు చేయాలంటూ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి మనీరాంసింగ్ డిమాండ్





**బెల్లంపల్లి,సెప్టెంబర్29(సూర్యరేఖ)**సింగరేణి కార్మికుల అభ్యర్థనలను గౌరవించి దసరా పండుగ సెలవు తేదీని అక్టోబర్ మూడవ తేదీకి మార్చాలని టిఎన్టియుసి నాయకులు డిమాండ్ చేశారు.యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం అక్టోబర్ రెండవ తేదీన గాంధీ జయంతి, విజయదశమి ఒకే రోజున పేడ్ హాలిడేగా ప్రకటించడం కార్మికులకు అసౌకర్యం కలిగిస్తోందని వారు తెలిపారు.సింగరేణి కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి టి.మణిరామ్ సింగ్ మాట్లాడుతూ...గాంధీ జయంతి రోజున జీవ హింస చేయరాదని,అలాగే తెలంగాణ ప్రజలు దసరా పండుగను ఘనంగా జరుపుకుంటారు. రెండు పండుగలు ఒకే రోజున రావడం వల్ల గనుల ప్రాంతాల్లో మైసమ్మ ఉత్సవాలు కూడా సరిగా జరగడం లేదు.కాబట్టి దసరా పండుగ సెలవు అక్టోబర్ మూడవ తేదీకి మార్చాలి" అని స్పష్టం చేశారు.కార్మికుల కోసం ఎల్లప్పుడూ నిలబడి పోరాడుతున్న మణిరామ్ సింగ్ కార్మికుల కోసం పోరాడే మంచి నాయకుడు అని సహనాయకులు పేర్కొన్నారు.కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సింగరేణి సిఎం. డి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్లి వెంటనే సెలవు తేదీ మార్పు ప్రకటించాలని టిఎన్టియుసి డిమాండ్ చేసింది. లేకపోతే సింగరేణి వ్యాప్తంగా అన్ని జి.ఎం. కార్యాలయాల ముందు ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో టి.మణిరామ్ సింగ్ (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) జి నారాయణ (ఉపాధ్యక్షులు),ఓ జీవరత్నం (జిల్లా కార్యదర్శి),పి. కొమురయ్య మాదాసి గోపాల్ ఆర్.రాజయ్య గైన తిరుపతి ఎం.డి.సుభాన్ పాల్గొన్నారు.

# ఎస్టీపీ ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి






**పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తరలిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు**

**ఉప్పల్,సెప్టెంబర్29 (సూర్యరేఖ)**నగరంలో రూ.539 కోట్లతో వివిధ ప్రాంతాల్లో నిర్మించిన సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్(ఎస్టీపీ)ను సీఎం రేవంత్ రెడ్డి,రవాణాశాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,మేయర్ విజయలక్ష్మి ఆదివారం ప్రారంభించారు. రామంతాపూర్-అంబర్ పేట ప్రాంతంలో నిర్మించిన ఎస్టీపీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. నగరంలో రూ. 3849.10 కోట్లతో కొత్తగా నిర్మించనున్న 39 ఎస్టీపీలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.1878.55 కోట్లతో ప్యాకేజీ-1లో16 ఎస్టీపీల నిర్మాణం రూ. 1906. 44కోట్లతో ప్యాకేజీ-2లో 22 ఎస్టీపీల నిర్మాణం రూ.64.11కోట్లతో పీపీపీ మోడల్ లో ఒక ఎస్టీపీ నిర్మాణం,కార్యక్రమంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి,జిహెచ్ ఎసి కమిషనర్ కర్ణన్,మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి,ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,ఉప్పల్,చర్లపల్లి కార్పొరేటర్లు మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి బొంతు శ్రీదేవి మేడ్చల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారానికి వెళ్తున్న కుండే గణేష్ కు ఘన సన్మానం

**భాజపాను బలోపేతం చేయడానికి కృషి చేస్తా.. కుండే గణేష్**

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్29(సూర్యరేఖ)**
లంగర్ హౌస్ ప్రాంతంలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర భారతీయ జనతా పార్టీ అనుబంధ యువ మోర్చా అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదికపై బిజెపి అనుబంధ యువ మోర్చా రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా పధవి బాధ్యతలు స్వీకరించడానికి వెళ్తున్నా సందర్భంగా కుండే గణేష్ ను మర్యాద పూర్వకంగా ఆహ్వానించి,క్రేన్ సహాయంతో భారీ గజ మాలను వేసి శాలువాలతో సత్కరించి కుండే గణేష్ కి లాంగర్ హౌస్ గోల్కొండ డివిజన్ బిజెపి అధ్యక్షులు బిజెవైయం అధ్యక్షులు,రాష్ట్ర జిల్లా నాయకులు శుభకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా కుండే గణేష్ మాట్లాడుతూ...ఓ చెట్టు ఆకులు,పూలు పండు కసి,నీడను ఇవ్వాలంటే ఆ చెట్టు దృఢంగా ఉండాలని,అలాగే పార్టీ పటిష్టంగా ఉండాలంటే క్రింది స్థాయి కార్యకర్తలు,నాయకులు ప్రజలతో మమేకమై వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉంటేనే ప్రజలు మన వెంట ఉంటూ,మన పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడానికి



ప్రజలు మనకు దోహదపడతారని అన్నారు.నా ఊపిరి ఉన్నంతవరకు భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని కుండే గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నితీష్ రెడ్డి,రాజేష్ యాదవ్,ఆల్వాల్ ఇంద్రసేనరెడ్డి,పూర్ణ చందర్ సి.ఉదయ్ కుమార్,నాగేంద్ర ప్రకాష్ రెడ్డి అర్పణ్ కంఠ జెన్నా సుధాకర్ నరేందర్ ఆకాష్ సింగ్ శ్రవంత్ యోగరాజ్ సింగ్,శ్రీకాంత్ యాదవ్ అనిల్ సి.సంతోష్ వరాల భాస్కర్ వ్యాస్ నితిన్ శ్రీనాథ్ తదితరులు పాలొన్నారు.

## సద్దుల బతుకమ్మ పండుగకు సంపుల కవర్ల పంపిణీ చేసిన..కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్



**ఉప్పల్, సెప్టెంబర్29(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జిహెచ్ఎంసి ద్వారా ఏర్పాటు చేసిన బతుకమ్మ కవర్లను వివిధ కాలనీలకు బస్తీలకు బతుకమ్మ సంపులు ఏర్పాటు చేసి వారికి కవర్లను పంపిణీ చేయడం జరిగింది. కార్పొరేటర్ కార్యాలయంలో వివిధ కాలనీల ప్రతినిధులను పిలిచి వారందరికీ బతుకమ్మ సంపులకు కవర్లను పంపిణీ చేయడం జరిగింది అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...చిల్కానగర్ డివిజన్ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరూ కూడా దసరా పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని అందరికీ అడ్వాన్సుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## పార్టీ విజయానికి ప్రతి నాయకుడు కృషి చేయాలి..



**బెల్లంపల్లి,సెప్టెంబర్29(సూర్యరేఖ)**మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశంలో కేటీఆర్,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని స్థానాలను గెలిచేలా పార్టీ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని సూచించారు. అలాగే,నిబద్ధత కలిగిన నాయకులను మాత్రమే పోటీకి నిలిపేలా శ్రద్ధ వహించాల్సినదని ఆయన పేర్కొన్నారు.కేటీఆర్ సూచనల ద్వారా దుర్గం చిన్నయ్యను పార్టీ కార్యకలాపాల్లో క్రమబద్ధ,నిబద్ధ నాయకుడిగా హైలైట్ చేసినట్టు,బాల్క సుమన్ను కూడా ప్రజల సేవలో నిబద్ధత చూపిన నాయకుడిగా ప్రోత్సహించారు.అలాగే,పార్టీ విజయానికి ప్రతి స్థానం కీలకం కాబట్టి, ప్రతి నాయకుడు మరియు కార్యకర్త పూర్తి పట్టుదలతో కృషి చేస్తారని కేటీఆర్ తెలిపారు.దుర్గం చిన్నయ్య కూడా కేటీఆర్ సూచనలను గౌరవిస్తూ నియోజకవర్గంలోని అన్ని స్థానాల విజయానికి తన పక్కన ఉన్న నాయకులు, కార్యకర్తలతో మొత్తం కృషి చేయనున్నట్లు చెప్పారు

## ఆరోగ్య కేంద్ర పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి..

**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**



**నారాయణపేట,సెప్టెంబర్29(సూర్యరేఖ)** ఆరోగ్య కేంద్రం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అర్బన్ హెల్త్ సెంటర్ ( పట్టణ ఆరోగ్య కేంద్రం)ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్ లోని అన్ని గదులను పరిశీలిం చారు.అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా ? లేదా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.సెంటర్ కు వచ్చిన పలువురు రోగులతో మాట్లాడి వైద్య సేవలు గురించి ఆరా తీశారు.ఆస్పత్రి పరిసరాలను చూసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని,అలాగే ఆస్పత్రిలోని అన్ని గదుల కిటికీలకు జాలి తెర ఏర్పాటు చేయించాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ హెల్త్ సెంటర్ లో రక్త పరీక్ష చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్,హెల్త్ సెంటర్ వైద్య అధికారి డాక్టర్ నరసింహారావు సగరీ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి అక్టోబర్ 3న సెలవు కోరిన ఏఐటీయూసీ..



**బెల్లంపల్లి,సెప్టెంబర్29(సూర్యరేఖ)** బెల్లంపల్లి శాంతిఖని గని ఆవరణలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది.బ్రాంచ్ ఇంచార్జ్ చిప్ప నర్సయ్య మాట్లాడుతూ...గాంధీ జయంతి రోజున దసరా రావడంతో ఆ సెలవు దినాన్ని అక్టోబర్ 3కి మార్చాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా న్యాయంగా ఇవ్వడంలో యాజమాన్యం విఫలమైందని,అనేక సమస్యలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని విమర్శించారు.కార్మికుల హక్కుల కోసం పోరాటమే మార్గమని నర్సయ్య స్పష్టం చేశారు.అనంతరం గని మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వొడ్నాల శ్రీకాంత్,గణేష్,పోగుల రాజేందర్,దుర్గం రాజేష్, సంతోష్ కుమార్ రామచందర్ రవికుమార్,శ్రావణ్, ప్రవీణ్,బుచ్చయ్య,జనార్ధన్ పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు...



**నిజాంపేట,సెప్టెంబర్29(సూర్యరేఖ)**మండల పరిధిలోని నందిగామ నస్కల్ రాంపూర్, నార్లపూర్,గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు.మహిళలు వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల ముందు తమ ఇంటి ఎదుటి వేసిన ముగ్గుల్లో బతుకమ్మ నఉంచి పాటలు పాడారు.అనంతరం ప్రధాన కూడలి వద్ద బతుకమ్మలను ఉంచి ఓకేసి పువ్వేసి చందమామ...చిత్తు చిత్తుల బొమ్మ... అంటూ మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరం ఆయా గ్రామాల్లోని చెరువుల కుంటల్లో బతుకమ్మ నిమజ్జనం చేశారు.మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,దేశెట్టి లింగం,లింగంగౌడ్, లింగస్వామి,నాగరాజు,పరశురాములు,సుధాకర్ రెడ్డి,నగేష్,ఎల్లం యాదవ్ తీగల శ్రీనివాస్ గౌడ్,ఎర్ర గౌడ్,మాజీ సర్పంచులు ఆకుల బాలయ్య,సంగు స్వామి,మాజీ ఉపసర్పంచ్ సంజీవులు,మాజీ కోషన్స్ సభ్యులుగౌస్ తదితరులు,పాల్గొన్నారు.

## సూర్యరేఖ"దినపత్రిక కథనానికి స్పందించిన అధికారులు..



**నిజాంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)**మండల కేంద్రానికి చెందిన తిరునహరి పద్మ,కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యింది.బేస్మెంట్ పూర్తి చేసుకుని మూడు నెలలు అవుతున్న ఆమె ఖాతాలో డబ్బులు పడడం లేదని "సూర్యరేఖ" దినపత్రికలో ప్రచురించడం జరిగింది.ఈ కథనానికి అధికారులు స్పందించి బేస్మెంట్ ఫొటో క్యాప్చర్ చేసుకొని రెండు మూడు రోజులలో డబ్బులు జమవుతావని లబ్ధిదారునికి తెలియజేయడం జరిగింది విడుదలవారీగా ఇల్లు నిర్మాణం చేపట్టుకోవాలన్నారు.దీంతో అధికారులకు, సూర్యరేఖ దినపత్రిక యాజమాన్యానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం..



**నాంపల్లి,హైద్రాబాద్, సెప్టెంబర్29 (సూర్యరేఖ)** రక్తాన్ని కృతిమంగా తయారు చేయలేమని మరొకరి ద్వారా మాత్రమే సేకరించగలమని కార్వాన్ యూ.పి.హెచ్.సి1 డా.శ్రీకాంత్ అన్నారు. కార్వాన్ ఎంసిహెచ్ పార్క్ ప్రక్కన గల యూ.పి.హెచ్.సి1 ప్రాంగణంలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డా.శ్రీకాంత్ మాట్లాడుతూ...రక్త దాన ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి తెలియాల్సిన అవసరం ఉందని ప్రజలకు అయన వివరించారు.

# భక్తిశ్రద్ధలతో కౌండిన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రులు







**ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్రమం..**
**వినూత్న కార్యక్రమాలతో ఆకర్షణగా నిలిచిన యూత్ సభ్యులు..**

**నిజాంపేట,సెప్టెంబర్29(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో కౌండిన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 21వ వార్షికోత్సవం యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా పురోహితులు విశ్వేశ్వర శర్మ మాట్లాడుతూ...కౌండిన్య యూత్ అసోసియేషన్ వారి 21వార్షికోత్సవంలో భాగంగా దేవీ శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా దశావతారం సెట్టింగ్ తో పాటు ప్రతిరోజూ నిత్య అన్నదానం కార్యక్రమం కొనసాగుతుంది.అలాగే అమ్మవారి ఊరేగింపుతో పాటు పల్లకి సేవ గణపతి హెూమం, శాండీ హెూమం బోనాలు చప్పన్ బోగ్ తెప్పోత్సవం, దీపారాధన కుంకుమ అర్చన,భరతనాట్యం సేవ, వంటి వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో విశేషంగా జరిపించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం దేవి శరన్నవరాత్రులను గౌడ సంఘం, కౌండిన్య యూత్ అసోసియేషన్ సభ్యులు,నస్కల్ గ్రామస్థులు చురుకుగా పాలుపంచుకుని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని,వారి వారి కుటుంబ సభ్యులకు ఆ దుర్గమ్మ వారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌండిన్య యూత్ అసోసియేషన్ గౌడ సంఘ సభ్యుల, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమహంకాళి ఆలయంలో శ్రీసరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు





**ఉప్పల్,సెప్టెంబర్29 (సూర్యరేఖ)** ఉప్పల్ లోని శ్రీమహంకాళి దేవాలయంలో సోమవారం అమ్మవారిని శ్రీసరస్వతిదేవిగా అలంకరించారు.ఈ సందర్భంగా జరిగిన పూజ కార్య క్రమంలో ఆలయ చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి పలువురు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ దేవి అభిషేకం, తిరుమంజన సేవ,దేవి అలంకరణ ప్రభాత దర్శనం, ఏకాదశ హరతులు,చతుష్టపచార పూజలు,కుంభ హారతి,తీర్థ ప్రసాద వితరణ,దుర్గా హెూమం సాయంత్రం ప్రదోషకాల,చుతు షష్టుపచార పూజ, సామూహిక అష్టోత్తర కుంకుమార్చనలు,నక్షత్ర హారతి,తీర్థ ప్రసాద వితరణ,ఏకాంత సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట ధర్మారెడ్డి, కొల్లు బాలరాజ్ కాంగ్రెస్ నాయకులు బజారు జగన్నాథ్ గౌడ్ ఆలయ కమిటి ప్రతినిధులు బిక్కుమళ్ల అంజయ్యగుప్త సల్ల రాజిరెడ్డి ఈగ ఆంజనేయులు భాస్కర్ గుమ్మడవెల్లి కృష్ణ మురళీ, అన్నపురెడ్డి కృష్ణారెడ్డి నరేష్ శాగశేఖర్ రాఘవేంద్ర

## బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలంలో బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక

**గులాబీ కండువా కప్పి ఆహ్వానించి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**






**బెల్లంపల్లి,సెప్టెంబర్29 (సూర్యరేఖ)** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సమక్షంలో వేమనపల్లి మండల్ మాజీ జెడ్పిటిసి రుద్రబట్ల సంతోష్ కుమార్,మండల అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ ఆధ్వర్యంలో 400 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే స్వయంగా వారిని పార్టీకి ఆహ్వానించి, రాబోయే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు యువత,మహిళలు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్29 (సూర్యరేఖ)** దేవి నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ హెచ్ఎండిఏ లేఔట్ లో గల బొప్పన్ చెరువు కట్టమైసమ్మ అమ్మవారిని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదానం చేపట్టారు.ఈ కార్యక్రమంలో లేకల అంజి రెడ్డి,నిధనకవి సుధాకర్,ఈగ సంతోష్ ముదిరాజ్,శమీర్పేట్ వినోద్ రెడ్డి,శమీర్పేట్ రోకేష్ రెడ్డి,సుమన్ శర్మ,తుమల దేవిరెడ్డి,రంగనాథ్ గౌడ్ రమాకాంత్ రెడ్డి సునీత ప్రమోద నర్సింహ రెడ్డి,సురేష్,బోడిగా మల్లేశ్ కస్తూరి టిల్లు,బీమ్ సేన్,ఉపేందర్ రమణరెడ్డి,మోహన్ నాయక్ గణేశ్ వెంకట్ రెడ్డి సుబ్బరెడ్డి చంద్రరెడ్డి భిక్షపతి వెంకట్ రెడ్డి,దామోదర్ రెడ్డి కొండల్ రెడ్డి రజిత రెడ్డిగారి సత్తి రెడ్డి రెడ్డిగారి సంజీవ్ రెడ్డి నాగరాజు సుమలత కృష్ణవేణి భారతమ్మ సుధ సువర్ణ మల్లమ,జోతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్





**నారాయణపేట,సెప్టెంబర్29(సూర్యరేఖ)** నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి, అమ్మిరెడ్డిపల్లి గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సోమవారం పరిశీలించారు.అప్పక్ పల్లి గ్రామంలో ఓ ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచిన ఆ ఇంటి లబ్ధిదారురాలిని అభినందించారు. అప్పక్ పల్లి గ్రామానికి మొత్తం 50 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా,వాటిలో 16ఇండ్ల నిర్మాణాలు రూఫ్ లెవల్ స్లాబ్ లెంటల్ లెవల్ లో కొనసాగుతున్నాయని హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ జిల్లా కలెక్టర్,కు వివరించారు. మిగతా 34మంది లబ్ధిదారులు ఇంకా ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించ లేదని,వారు ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించేలా వారికి ప్రోత్సాహం అందిస్తున్నట్లు పీడీ తెలిపారు.అలాగే అమ్మిరెడ్డిపల్లి గ్రామానికి మంజూరైన 15ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో బేస్ మెంట్ లెవల్లో కొనసాగుతున్నాయని ఆయన కలెక్టర్ కు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్ట ర్ మాట్లాడుతూ...జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో నారాయణపేట మండలం పురోగతిలో ఉండటంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుదర్శన్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**ఉప్పల్,సెప్టెంబర్ 29 (సూర్యరేఖ)** సద్దుల బతుకమ్మను నాచారం డివిజన్లో మహిళలు ఘనంగా జరుపుకున్నారు.నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ వారి నివాసం వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాలలో బతుకమ్మ ఆడి పాడి సంబరాల్లో మునిగిపోయారు. అలాగే అన్నపూర్ణ కాలనీలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో కలిసి బతుకమ్మ ఆడారు. మహిళలంతా ఒక్కచోట చేరి ఆడిపాడు తూ సంబరాలు చేసుకుంటున్నారు. తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. వందలాది మంది మహిళలు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడిపాడుతున్నారు.

## భాజపా జిల్లా ఉపాధ్యక్షుడిగా తుమ్మ బాలకిషన్..



**కామారెడ్డి,సెప్టెంబర్29(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా తుమ్మ బాలకిషన్ నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు సోమవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రకటించారు మునిసిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన తుమ్మ బాలకిషన్ భారతీయ జనతా పార్టీ గ్రామ అధ్యక్షుడిగా,కామారెడ్డి రూరల్ మండల అధ్యక్షుడుగా,భారతీయ రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా,బాధ్యతలు నిర్వహించారు జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు భారతీయ జనతా పార్టీకి అభినందనలు తెలిపారు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానని బాలకిషన్ తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు

**జిల్లా కలెక్టర్ శిక్తాపట్నాయక్.**



**నారాయణపేట,సెప్టెంబర్29(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో నారాయణపేట జిల్లాలో తక్షణమే స్థానిక సంస్థల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియ మావళి ) అమలులోకి వచ్చినట్లు జి ల్లా ఎన్నికల అథారిటీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరమంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎంపీటీసీ,జడ్పీటీసీ,గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సోమవారం షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని అందువల్ల తక్షణమే కోడ్ అమల్లోకి వచ్చినట్లు ప్రకటించారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి కొత్త ప్రాజెక్టులు,కొత్త మంజూరులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరపడానికి వీలు లేదని తెలిపారు.అధికారులు నాల్గవ తరగతి ఉద్యోగుల నుండి జిల్లా కలెక్టర్ వరకు పొరుగుసేవల సిబ్బంది,కాంట్రాక్టు ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ పరిధి లో మాత్రమే పనిచేస్తారని,ఎట్టి పరిస్థితుల్లో రాజకీయ నాయకులతో కలిసి పాల్గొనడం,పార్టీ ర్యాలీలో పాల్గొనడం,మరే ఇతర రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొంటే ఎన్నికలప్రవర్తన నియమావళిఉల్లంఘన కిందికి వస్తుందని,అలాంటి సి బ్బంది పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు కోడ్ అమల్లో వచ్చిన ప్రాంతాల్లో వెంటనే రాజకీయ ప్రచారాలు,పోస్టర్లు, ఫ్లెక్సీలు గోడ రాతలు తొలగించాలని ఆదేశించారు.ఈ రోజు నుండి ఎ న్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని తెలియజేశారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.శ్రీను,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ శోభతో మెదక్ జిల్లాలో ఉత్సాహం

**ఆడపడుచుల ఆత్మగౌరవం ప్రకృతి ప్రేమకు ప్రతీక బతుకమ్మ పండుగ...**
**బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం. పద్మాదేవేందర్ రెడ్డి..**



**రామాయంపేట,సెప్టెంబర్29 (సూర్యరేఖ)** సద్దుల బతుకమ్మ సందర్భంగా మెదక్ జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే ఎం. పద్మాదేవేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సొంత సంస్కృతి,ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రతి ఇంటా సంతోషంగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.బతుకమ్మ పండుగ విశిష్టతను వివరిస్తూ,"పూలను దేవతగా కొలిచే ఆచారం తెలంగాణ సొంతం.ప్రకృతిని ఆరాధించే అపూర్వమైన పండుగ బతుకమ్మ. చెట్లు, పుట్టలు, పూలతో బతుకమ్మను పేర్చడం మన ప్రకృతి ప్రేమకు నిదర్శనం.ఇది మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక" అని పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగను అధికారికంగా ప్రకటించి ప్రతి సంవత్సరం బతుకమ్మ కానుకగా ఆడపడుచులకు చీరెలు పంపిణీ చేయడం గొప్ప విషయమని గుర్తు చేశారు.ప్రజలంతా ఆనందోత్సాహాలతో ఐక్యతతో ఈపండుగను జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

**బతుకమ్మ విశిష్టత..**

మహిళలే ప్రధానంగా పాల్గొనే అపూర్వ పండుగ.తొమ్మిది రోజుల పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మలు పేర్చడం.చివరి రోజున సద్దుల బతుకమ్మను గ్రామ చెరువులు,వాగుల్లో నిమజ్జనం చేయడం.పూలతో పాటు ప్రకృతిని,పుట్టను, మాతృదేవతను ఆరాధించే ఆచారం. సమైక్యత,సోదరభావం ప్రకృతి పరిరక్షణకు ప్రతీక.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తూ, దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని పద్మాదేవేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ఉద్యోగాలు ఇవ్వాలన్న ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..

**బాద శ్రేయ**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 29(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్స్ పరీక్షలు రాసి ఉద్యోగం సంపాదించాలన్న,ఉద్యోగాలు ఇవ్వాలన్న ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని జిహెచ్ఎంసి కమిషనర్ గా నియామకపత్రం అందుకున్న బాద శ్రేయ పేర్కొన్నారు.బాద శ్రేయ జిహెచ్ఎంసి కమిషనర్ గా నియామకపత్రం అందుకున్న సందర్భంగా కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మామిడి మాధవి,ఉపాధ్యక్షురాలు వనజ,ప్రధాన కార్యదర్శి హేమలత బృందం బాద శ్రేయని శాలువాతో సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కుమారస్వామి జయరాం క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు ఖరారు కావడంతో వేడెక్కిన రాజకీయం..




**కామారెడ్డి,సెప్టెంబర్29(సూర్యరేఖ)** స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు కావడంతో కామారెడ్డి జిల్లాలో రాజకీయ వేడెక్కింది. ప్రధాన పార్టీలైన అధికార ప్రతిపక్షాల నుంచి టికెట్లు కోసం ఆశావాహుల ప్రయత్నాలు ముమురమయ్యాయి కామారెడ్డి నియోజకవర్గంలో అధికార పార్టీలో టికెట్ల కోసం తీవ్ర పోటీ నెలకొంది. పార్టీ పెద్దల చుట్టూ ఆశావాహులు తిరుగుతూ తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఎవరికీ టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా గెలిపించుకుంటాం అని నాయకులు బహిరంగంగా ప్రకటిస్తున్నప్పటికీ ఈ ఐక్యత ఎంతవరకు నిలుస్తుంది అనేది ప్రశ్నార్థకం.! అంతర్గత అసంతృప్తులు,వర్గ పోరాటాలు టికెట్ల పంపిణీలో కీలకంగా మారనున్నాయి.గెలుపు గుర్రాల ఎంపిక అధికార పార్టీకి సవాలుగా మారింది. మరోవైపు ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుని అధికార పార్టీకి షాక్ ఇవ్వాలని స్కెచ్ వేస్తుంది.అధికార పార్టీ వైఫల్యాలపై జిల్లాలో తీవ్రంగా విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి స్థానిక సమస్యలను నిరుద్యోగ నిరాశను తమ ప్రధాన ప్రచారాంశాలుగా చేసుకొని ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి ప్రభుత్వ వ్యతిరేక ఓటును తమకు అనుకూలంగా మలుచోవడానికి ప్రతిపక్షాలు ప్రయత్నాలు చేస్తున్నాయి.

## వైభవంగా కాట్రియాల గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు..




**రామయంపేట,సెప్టెంబర్29(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు సోమవారం ఘనంగా జరిగాయి.తొమ్మిది రోజుల పాటు కొనసాగిన బతుకమ్మ ఉత్సవాలు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై,సద్దుల బతుకమ్మతో ముగిసాయి.గ్రామ చావడిలో తొమ్మిది రకాల పువ్వులతో అందంగా పేర్చిన బతుకమ్మలను మహిళలు పెద్ద ఎత్తున సమర్పించారు.గౌరమ్మగా కొలిచే బతుకమ్మ చుట్టూ వలయాలు కట్టి సాంప్రదాయ పాటలు పాడుతూ,ఆటలు ఆడుతూ గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిసిపోయింది.స్థానిక చెరువులో బతుకమ్మ నిమజ్జనం చేయనున్నామని మహిళలు తెలిపారు.బతుకమ్మ ఆటలతో కాట్రియాల గ్రామం కళకళలాడగా, పల్లెటూరి సాంప్రదాయం మరోసారి ప్రతిఫలించింది.బతుకమ్మ పండుగ ప్రత్యేకత ఏమిటంటే ప్రకృతితో అనుబంధం కలిగిన పూల పండుగ కావడం. వసంతం రాబోయే ఈశరన్నవరాత్రి సమయంలో పువ్వులతో చేసే ఈపూజలు మహిళా శక్తి ప్రతీకగా నిలుస్తాయి.సమాజంలో ఐక్యతను పెంపొందించే ఈ ఉత్సవం,తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది.

**బతుకమ్మ అంటే తెలంగాణ సంస్కృతి సారథి..**

తొమ్మిది రోజుల పూల పండుగ ఎంగిలిపూలతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసాయి.పల్లెలు,పట్టణాలలో మహిళలే ప్రధాన పాత్ర పోషిస్తారు.గౌరమ్మ ఆరాధనతో కుటుంబ శ్రేయస్సు కోరే ఆచారం. కాట్రియాల గ్రామంలోని ఈ ఉత్సవం స్థానికులకు మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ విశిష్టతను మరింతగా వెలుగులోనికి తెచ్చింది.

# కొల్చారం మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు





**సద్దుల బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేక పండుగ..**

**కొల్చారం,సెప్టెంబర్29(సూర్యరేఖ)** తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా సద్దుల బతుకమ్మను కొల్చారం మండలం చిన్న ఘనాపూర్,వరిగుంతం, కోనాపూర్,మాదాపూర్,దుంపలకుంట,ఏనుగండ్ల వివిధ గ్రామాలలో మహిళలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు.పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలు ఇంటింటి వద్ద సాంప్రదాయబద్ధంగా సిద్ధం చేసి,మైదానాలు, దేవాలయాల వద్ద సమిష్టిగా ఆరాధించి నిమజ్జనం చేశారు.బతుకమ్మ చుట్టూ వలయం కట్టుకుని మహిళలు సంప్రదాయ గీతాలను ఆలపిస్తూ తాళ్లకు తాళ్లు వేసి నృత్యాలు చేస్తూ పండుగ ఆనందాన్ని రెట్టింపు చేశారు.చిన్నారుల నుండి వృద్ధుల వరకు అందరూ ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.

**- సద్దుల బతుకమ్మ ప్రత్యేకత..**

సద్దుల బతుకమ్మలో అన్నం,ఆకుకూరలు,పప్పులు, పూలతో కూడిన నైవేద్యం ప్రత్యేకంగా సమర్పిస్తారు. ఇది భక్తిని మాత్రమే కాక,ప్రకృతిని స్మరించుకునే పండుగగా,కుటుంబాల ఐక్యతను ప్రతిబింబించే పండుగగా నిలుస్తుంది.మహిళలు పల్లె వంటకాలతో కూడిన నైవేద్యాన్ని సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు.

**- గ్రామాల్లో పండుగ ఉత్సాహం..**

పల్లెలో ప్రతి ఇంటిలో మహిళలు తెల్లవారు జామునే లేచి పూలు ఏరుకుని బతుకమ్మను సిద్ధం చేశారు. గ్రామంలోని చెరువులు గంగమ్మ గుంటలు, దేవాలయాల వద్ద బతుకమ్మలతో కూడిన శోభ అలరించింది. చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంది.

**-మహిళల అభిప్రాయాలు..**


ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ... "బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆత్మ.సద్దుల బతుకమ్మలో అన్నం ఆకుకూరలతో నైవేద్యం సమర్పించడం అంటే ప్రకృతి సంపదకు కృతజ్ఞతలు తెలిపే సంప్రదాయం.ఇది భక్తి, ఆనందం ఐక్యతకు ప్రతీక"అని అన్నారు.



**-సాంప్రదాయం-సంస్కృతి కలయిక..**

సద్దుల బతుకమ్మ వేడుకలు పల్లెలు,పట్టణాలు అన్న తేడా లేకుండా అంగరంగ వైభవంగా జరుపుకుంటారు.పూల రంగులు,పాటల సవ్వడి, నృత్యాల సందడి అమ్మవారి ఆరాధనతో తెలంగాణ సాంస్కృతిక వైభవం ప్రతిఫలించింది.ఈ బతుకమ్మ సంబరాలలో కొల్చారం మండలం మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్,కొల్చారం మండలం యువత విభాగం అధ్యక్షులు తుంకులపల్లి సంతోష్ రావు,చిన్న ఘనపూర్ మాజీ సర్పంచ్ ఇందిరా ప్రియదర్శిని సందీప్,యువ నాయకుడు బైకరి శ్రీకాంత్,అన్ని గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు గ్రామ పెద్దలు,చిన్నలు,తదితరులు పాల్గొన్నారు.

# కూతురి పుట్టిన రోజు సందర్భంగా మహిళలకు పండుగ కానుక







**మహిళలకు చీరెలు పంపిణీ చేసిన తహసిల్దార్**

**మందమర్రి,సెప్టెంబర్29(సూర్యరేఖ)** తన కూతురు మనస్విని పుట్టిన రోజు సందర్భంగా సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ మహిళలకు చీరలను కానుకగా అందించారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తన కూతురు పనకంటి మనస్విని పుట్టిన రోజు సంధర్భంగా కార్యాలయ మహిళా సిబ్బందికి,రెవెన్యూ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన మహిళలకు మండల తహసిల్దార్ పండుగ కానుకగా చీరెలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పూలను దేవతగా పూజించి, ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల పూల పండుగ బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.తన కూతురి పుట్టినరోజు వేడుకలు ఆడంబరంగా జరుపుకోకుండా కార్యాలయ సిబ్బందితో జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.మా పాప పుట్టిన రోజున మా కార్యాలయ మహిళా సిబ్బందితో పాటు రెవెన్యూ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన మహిళలకు చీరలు పంపిణీ చేయడం,వారికి ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ పండగ సందర్భంగా మహిళలకు చీరలు పంచడంలో ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా మనస్వినికి మహిళలు ఆశీర్వాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుమన్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి రాథోడ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హ్యాండ్సమ్ చిన్నారులు..సేవ గుణం అంటే ఇలా ఉండాలి

**కొల్చారం,సెప్టెంబర్29(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ పరిసర ప్రాంతంలో మెదక్-సంగారెడ్డి జాతీయ రహదారి పై పెద్ద గుంత పడడంతో అక్కడ ఒక అతను బైక్ పై నుండి పడ్డ అతను చూసిన చిన్నారులు ఆ గుంతను గడ్డపార,గంపలు,పారతో ఆగుంతను పూడ్చేశారు.ఈ సందర్భంగా చిన్నారులు మాట్లాడుతూ...మేము మంజీరా నుంచి వచ్చే నీళ్లను చూద్దామని,వచ్చేసరికి రోడ్డుపైన ఉన్న గుంతలో ఒకతను బైక్ పై నుండి పడడంతో తెలుసుకున్న చిన్నారులు ఆ గుంతను పూడ్ చేయడానికి మూడు గంటల సమయం పట్టిందని చిన్నారులు తెలిపారు. నిత్యం ప్రభుత్వ అధికారులు మెదక్-సంగారెడ్డి రహదారి వైపు తిరుగుతున్న రోడ్డుపైన గుంతలు పడ్డ పరిస్థితిని గమనించకపోవడం గమనార్ధం.గుంతను



పూడ్చేసిన వారిలో చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన చిన్నారులు బత్తుల చరణ్,బత్తుల చెర్రీ,రొడ్డ యోహాన్,బత్తుల దయానంద్,దార ప్రేంజిత్,ఎరుకల అజయ్ పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్



**ఉప్పల్,సెప్టెంబర్ 29(సూర్యరేఖ)** సద్దుల బతుకమ్మను నాచారం డివిజన్లో మహిళలు ఘనంగా జరుపుకున్నారు.నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ వారి నివాసం వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాలలో బతుకమ్మ ఆడి పాడి సంబరాల్లో మునిగిపోయారు.అలాగే అన్నపూర్ణకాలనీలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో కలిసి బతుకమ్మ ఆడారు.మహిళలంతా ఒక్కచోట చేరి ఆడిపాడుతూ సంబరాలు చేసుకుంటున్నారు.తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. వందలాది మంది మహిళలు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడిపాడుతున్నారు.

## ఘనంగా కాట్రియాల తండాలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..



**రామాయంపేట,సెప్టెంబర్29(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కాట్రియాల తండాలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని శివాలయంలో బీఆర్ఎస్ నాయకుడు రామకృష్ణ ప్రత్యేక అభిషేకం,అర్చన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఉత్సవాలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని దుర్గామాత ఆశీస్సులు తీసుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శ్యాములు,తండా ప్రజలు సహకరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలి..

**ఎమ్మెల్యే కె.వి.ఆర్.**



**కామారెడ్డి,సెప్టెంబర్29(సూర్యరేఖ)** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పని చేయాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి భాజపా కార్యకర్తలకు పిలుపునిచ్చారు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ పదాధికారుల సమావేశాన్ని నిర్వహించారు.కార్యకర్తలను ప్రజా ప్రతినిధులుగా చేసే ఎన్నికలని ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని ఆయన అన్నారు.అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలుపునకు కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా భాజపా అధ్యక్షులు నీలం చిన్న రాజులు తోపాటు ఆయా మండలాల అధ్యక్షులు, అనుబంధ సంస్థల నాయకులు పాల్గొన్నారు

## నల్లంపల్లి గ్రామంలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు..



**అందోల్,సెప్టెంబర్29(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో ఘనంగా బతుకమ్మ పండగను జరుపుకున్నారు. రంగు రంగు పూలతో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒకలయతో అడుగులు వేస్తూ బతుకమ్మ పాటలను ఆడి పాడారు.అనంతరం బతుకమ్మలను బావి,నీటి ప్రవాహంలో నిమజ్జనం చేశారు.

# రాజేంద్రనగర్ డిసిపిగా యోగేష్ గౌతం

**నూతన రాజేంద్రనగర్ డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన యోగేష్ గౌతమ్.**
**యోగేష్ గౌతమ్ కు బాధ్యతలు అప్పజెప్పిన పూర్వపు డిసిపి చింతమనేని శ్రీనివాస్**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్29(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ డివిజన్ నూతన డిసిపిగా యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పదవి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం రాజేంద్రనగర్ లోని పశువైద్య విశ్వవిద్యాలయంలోని డీసీపీ కార్యాలయంలో యోగేష్ గౌతమ్ పూర్వపు డిసిపి చింతమనేని శ్రీనివాస్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డిసిపి యోగేష్ గౌతమ్ ప్రసంగిస్తూ...అసాంఘిక శక్తుల పట్ల పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యకలాపాలు నిర్వహిస్తే అంతమొందించాలని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాథం కలిగించే వారి పట్ల పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన భద్రత కల్పించాలని సూచించారు. పూర్వపు డిసిపి చింతమనేని శ్రీనివాస్,కు రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్





రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో రెడ్డి, మైలార్ దేవ్ పల్లి ఇన్స్పెక్టర్ నరేందర్, అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు,శంకర్ పల్లి ఇన్స్పెక్టర్




శ్రీనివాస్ గౌడ్,లతో పాటు పలువురు అధికారులు సిబ్బంది వీడ్కోలు పలికారు.నూతన డిసిపి యోగేష్ గౌతమ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# దుర్గమ్మ సన్నిధిలో విలువిద్య ప్రదర్శన





**బాణం కొట్టు..డబ్బులు పట్టు..**
**70 మంది విలువిద్య పోటీలో..**
**నవదుర్గ ఉత్సవ కమిటీ యువ జ్యోతి సాంస్కృతిక కార్యక్రమాలు..**
**గణపతి శివాజీ రాముడు,లక్ష్మణుడు,అర్జునుడు,**
**హనుమంతుడు,దుర్గామాత వేషాలతో అలరించిన చిన్నారులు..**
**అద్భుతంగా రసవంతంగా సాగిన విలువిద్య పోటీలు..**
**విజేతలకు నగదు బహుమతి మెమోటోల్ల బహుకరణ..**

**రామాయంపేట,సెప్టెంబర్29(సూర్యరేఖ)** దుర్గానవరాత్రుల్లో రామాయంపేట పట్టణంలో నవదుర్గ ఉత్సవ కమిటీ స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో విలువిద్య ప్రదర్శన సాంస్కృతిక వేషాధారణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో గణపతి హనుమంతుడు, రాముడు లక్ష్మణుడు,దుర్గామాత శివాజీ అర్జునుడు వేషాలతో పాటలపై నృత్యం చేశారు.అనంతరం బాణం కొట్టు డబ్బులు పట్టు అని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన టార్గెట్ ను చేదించడానికి క్రీడాకారులు 70 మంది పోటీలో పాల్గొన్నారు.
ఆత్యధికంగా 2 వందల పాయింట్లు కస్తూరి హర్షవర్ధన్ చందు విష్ణు, తదితరులు సాధించారు. విజేతలకు బహుమతితో పాటు మెమోటలు యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ నవదుర్గ ఉత్సవ కమిటీ సభ్యులు దోమకొండ సిద్ధరాములు మర్కుసత్యం,లు అందజేశారు. మాసుల శంకర్ మర్కు వెంకటేశం, మర్కు సత్యనారాయణ. శ్రీకాంత్ వెన్నెల కిరణ్, నవదుర్గ ఉత్సవ కమిటీ నిర్వాహకుడు దోమకొండ శ్రీనివాస్,దుర్గామాతగా



గాయత్రి రాముడుగా చందు, లక్ష్మణుడిగా పోచమ్మల అనిల్,శివాజీగా పోచమ్మల శశి హనుమంతుడిగా కాట్రాల నందు,గణపతి బస్వాపూర్ బసవయ్య,అర్జునుడిగా విష్ణునాయక్ వేషాలు ధరించారు.

# అంగరంగ వైభవంగా రామాయంపేటలో సద్దుల బతుకమ్మ పండుగ

**ఆనందోత్సాలతో మహిళలు బతుకమ్మ ఆటలు పాటలు..**
**కరుణించిన వానదేవుడు ఆడపడుచులకు అంది వచ్చిన బతుకమ్మ వేడుకలు..**
**సాయంత్రం వేళ కొత్తచెరువు,వెంకయ్య చెరువు, సర్వయ్య కుంట బతుకమ్మల సందడి..**
**బతుకమ్మ చెరువుల వద్ద భారీ బందు బస్సు భద్రత ఏర్పాట్లు..**

**రామయంపేట్,సెప్టెంబర్30(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణం,మండలంలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా జరిగాయి.గత రెండు రోజుల నుండి బతుకమ్మకు కావలసిన రకరకాల తంగేడు గడ్డిపూలు అడవిచేమంతి గుమ్మడి ఆకులు తామర పూలను బజారులో దుకాణాలు వెలిశాయి.పట్టణం నుండే కాకుండా చుట్టుముట్టు మండలాల నుండి బంజారా మహిళలు పురుషులు తెచ్చి అమ్మడం జరిగింది.గౌనుగు పూలు దొరకపోవడంతో అధిక ధర కైనా ఖరీదు చేసి ప్రతి ఇంట్లో బతుకమ్మను అనేక రకాల పూలతో అలంకరించారు.పసుపుతో గౌరమ్మను చేసి బతుకమ్మలు పెట్టి వెంపలి చెట్టును గౌరమ్మ బతుకమ్మల మధ్యలో పెట్టి పసుపు కుంకుమ వేసి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు గంటసేపు జానపద బానిలో బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ



ఆడారు.కెసిఆర్ కాలనీ వెంకటేశ్వర కాలనీ ఏడిదిలే ఎల్లమ్మ కాలి నుండి సర్వయకుంట్లకు బతుకమ్మలను తీసుకువచ్చి నిమజ్జనం చేశారు.



రామాయంపేటలో అనాదిగా పట్టణంలోని పాత పట్టణం వెంకయ్య చెరువులోకి తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు.పట్టణ మున్సిపల్ అధికారులు, సిబ్బంది చెరువుల వద్ద జెసిబిలతో మరమ్మతు చేయించి బతుకమ్మలు వేయడానికి అనుకూలంగా మార్చారు.దారి వెంబడి ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయించారు.అధికార నాయకులు దగ్గరుండి పనులు నిర్వహించారు.పోలీస్ సిబ్బంది చెరువుల వద్ద పక్కన ఉన్న రోడ్లపై ట్రాఫిక్ ని అదుపు చేశారు.

## మంజీర పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన నారాయణఖేడ్ సబ్ కలెక్టర్



**నాగల్ గిద్ద,సెప్టెంబర్29(సూర్యరేఖ)** శివారులో మంజీర పరివాహక ప్రాంతం పరిశీలించిన అనంతరం పంట నష్టం గురించి నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి అడిగి తెలుసుకున్నారు.గూడూర్ గ్రామ శివారులో మాజీర పరివాహక ప్రాంతాన్ని సోమవారం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి పరిశీలించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...పంట నష్టం అంచనా వేసి నివేదిక పంపాలని,స్థానిక వ్యవసాయ అధికారులను ఆదేశించారు.వెంట తాహసిల్దార్ శివకృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్29(సూర్యరేఖ)** పూలనే పూజించే బతుకమ్మ పండుగను రాజేంద్రనగర్ లోని ఆడపడుచులు..చిన్నా పెద్ద తేడా లేకుండా పాల్గొన్నారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాలనీలు మారు మోగాయి. సోమవారం తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను (సద్దుల బతుకమ్మ)మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గునుగు తంగేడు తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను సాయంత్రం కాలనీల్లోని కూడళ్లలోకి తీసుకొచ్చి బతుకమ్మ పాటలు పాడారు.అనంతరం రాజేంద్రనగర్ లోని పత్తి కుంట,పల్లె చెరువు,పెద్ద తాళ్లకుంట,జిహెచ్ఎంసి వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన బేబీ పాండ్ లలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## దుర్గమ్మ చల్లని చూపు ప్రజలందరి పై ఉండాలి..

**లాల్ విజయ్ గౌడ్**



**జల్ పల్లి,సెప్టెంబర్29(సూర్యరేఖ)**దుర్గామాత చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని మామిడిపల్లి ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్ లాల్ విజయ్ గౌడ్ అన్నారు.దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లి గ్రామంలో శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారికి లాల్ విజయ్ గౌడ్ కుటుంబ సభ్యులు సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ గౌడ్ మాట్లాడుతూ...దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను మామిడిపల్లి గ్రామంలో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామన్నారు.శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను 2014 నుండి గత పన్నెండు సంవత్సరాలుగా ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.గత మూడు సంవత్సరాలుగా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి ముక్కుపుడకను లక్కీడ్రా ద్వారా భక్తులకు అందజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు లాల్ సతీష్ గౌడ్,బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి 3దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు




**నారాయణపేట,సెప్టెంబర్ 29 (సూర్యరేఖ)** స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు,జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నారాయణపేట జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీను,ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీఓ రామచంద్రనాయక్,జెడ్పీ సీఈఓ మొగులప్ప, డీఎస్పీ నల్లపు లింగయ్యలతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ...గ్రామ స్థాయిలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఎన్నికల నిర్వహణపై పిఓలు ఏపిఓలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఎఫ్ఎస్టీ,ఎస్ ఎస్టి,వీఎస్టీ, ఎంసిసి టీములను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంపిటిసి జడ్పిటిసి,వార్డు సభ్యులు, సర్పంచి ఎన్నికలు నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు.బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాలలో మరమ్మత్తు చేయించాలని,మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పారదర్శకత,నిష్పక్షపాత ధోరణి ఉండాలని కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.మద్యం,డబ్బులేదా బహుమతుల తదితర కార్యక్రమాలు ద్వారా ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలను అరికట్టేందుకు ప్రత్యేకబృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్లు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఏర్పాట్లను వేగవంతం చేయడంతోపాటు అవసరమైన సిబ్బంది,భద్రతా బలగాల సమన్వయం ఐటీఆధారిత పర్యవేక్షణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జిల్లాలలో బోర్డర్ చెక్ పోస్ట్,లను ఏర్పాటు చేసి తనికీలు చేపట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ఎంపిడిఓలకు,తహసీల్దార్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.నామినేషన్లు,కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ...జిల్లాలో13 జడ్పీటీసీ, 136 ఎంపీటీసీలకు రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,అలాగే జిల్లాలోని 272 గ్రామ పంచాయతీలకు గాను మొదటి విడతలో 67,రెండో విడతలో 95, మూడో విడతలో 110 గ్రామ పంచాయతీలకు ఎన్నిక లు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో నారాయణపేట జిల్లాలో తక్షణమే స్థానిక సంస్థల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి)అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ,జిల్లా కలెక్టర్ సూచించారు.కోడ్ అమల్లో వచ్చిందని వెంటనే రాజకీయ ప్రచారాలు పోస్టర్లు ఫ్లెక్సీలు,గోడరాతలు తొలగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు,ఎం పిడిఓలు ఎంపిఓలు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి






**నవరాత్రుల వేడుకల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్29(సూర్యరేఖ)**దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని స్తుతించడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నవరాత్రుల్లో భాగంగా డివిజన్ పరిధిలోని వాంబేకాలనీలో దుర్గామాత అమ్మవారి దేవాలయంలో 8వ రోజు శ్రీసరస్వతి దేవి అలంకరణ రూపంలో అమ్మవారిని దర్శించుకుని చిన్నారులకు అక్షరాభ్యాసం వారికి పాఠ్య పుస్తకాలు పలకలు అందజేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విజయదశమి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. ప్రజలందరికీ దేవి శరన్నవరాత్రి,దసరా శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.పండుగలు ఏవైనా కులమతాలకు అతీతంగా శాంతియుతంగా జరుపుకోవడం మంచిదన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ మహిళలు,డివిజన్లోని ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ వస్తువులను ప్రోత్సాహిద్దాం,ఉపయోగిద్దాం

**ఠాకూర్ దేవిశంకర్.**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్29(సూర్యరేఖ)** దేశ ప్రజలందరు స్వదేశీ వస్తువులను ఉపయోగిస్తూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని మాన్ కీ బాత్ వేదికగా ప్రధానమంత్రి దేశ ప్రజలకు పిలుపునివ్వడం జరిగిందని కార్వాన్ నియోజక వర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు ఠాకూర్ దేవిశంకర్ అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఠాకూర్ దేవిశంకర్ మాట్లాడుతూ...దేవి నవరాత్రులు,దీపావళి కానుకగా మోదీ దేశ ప్రజలకు గొప్ప బహుమతిగా జీ.ఎస్.టీ తగ్గింపులు చేసారని అన్నారు.ఇది పేద,మధ్య తరగతి ప్రజలకు ఊరటను ఇచ్చే విదంగా ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం మేడ్ ఇన్ ఇండియా,మేక్ ఇన్ ఇండియా నినాదంతో దేశియా ఉత్పత్తులను ప్రోత్సాహిస్తూ సహకారం అందించడం జరుగుతుందని అన్నారు.భారతీయ మహిళలు తమ నారీ శక్తితో వివిధ రంగాలలో చూపిస్తున్న ప్రతిభను ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకునేల ఎదగడం గర్వకారణం అని తెలిపారు. నేవి ఎయిర్ రక్షణ,రంగాలతో పాటు గ్రామీణ స్థాయి మహిళలు సైతం చిన్న చిన్న కుటీర పరిశ్రమలతో అభివృద్ధిని సాధిస్తున్నారని తెలియజేసారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ చేసిన సేవలను ప్రధాని గుర్తు చేయడం జరిగిందని అన్నారు.డా.కేశవ బలిరామ్ హెగ్డేవర్,గురూజీల స్ఫూర్తితో వారి ఆశయాలకు ఆకాంక్షాలకు అనుగుణంగా జాతీయత పునః నిర్మాణమే లక్ష్యంగా స్వయం సేవకులు పని చేయడం జరుగుతుందని అన్నారు. హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముని చరిత్రను ఆయన గొప్పతనాన్ని వాల్మీకి రాసిన రామాయణం సమస్త మానవాళికి ఆదర్శంగా నిలుస్తుందని అయోధ్య రామ మందిర పునః నిర్మాణంతో హిందువులు చిరకాల స్వప్నం నెరవేరిందని ఠాకూర్ దేవిశంకర్ గుర్తు చేశారు.

### జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు..

**మెదక్ ఎస్పి శ్రీనివాసరావు..**



**మెదక్,సెప్టెంబర్29(సూర్యరేఖ)** మెదక్ టాస్క్ ఫోర్స్ అధికారులు శంకరంపేట్-ఎ మాండలం,ఉతులూర్ గ్రామ పరిధిలో 40పీడీఎస్ బియ్యం సంచులను అక్రమంగా తరలిస్తున్న మహీంద్రా బొలెరో వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు.వాహనం మరియు స్వాధీనం చేసుకున్న బియ్యం సంచులను శంకరంపేట్-ఎ పోలీస్ స్టేషన్‌కు తరలించి,కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ... జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలి అని తెలిపారు.

### భారతీయ వరి పరిశోధన సంస్థలో హిందీ పక్వాడ సమరోవ్ కార్యక్రమం..

**హిందీ పాటల పోటీల్లో పాల్గొన్న పలువురు**




**రాజేంద్రనగర్,సెప్టెంబర్29(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సర్కిల్లోని భారతీయ వరి పరిశోధన సంస్థ హిందీ పక్వాడ సమరోవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.హిందీ పాటల పోటీలలో విజయం సాధించిన ఫోటోగ్రాఫర్ ఎం.నాగభూషణం టెక్నికల్ కార్యాలయంలో చేపట్టారు.నాగభూషణం కార్యాలయంలో శ్రావణ్ కుమార్,నాగభూషణం బాబి సినిమాలోని పాట మషాయర్తో నయీమగర్ హి అనే జబ్ సే వేకామైనే తుజుకు ముజుకో అని పాడారు.ఇంచార్జ్ డైరెక్టర్ ఆర్.మహేందర్ కుమార్,కేఏఓ శీతాంచుకుమార్ బహుమతులు అందజేశారు.

### ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా విజయదశమి వేడుకలు..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్29(సూర్యరేఖ)**అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని మనే మహాత్మా రావు ఆకాంక్షించారు.రాష్ట్రీయ స్వయం సేవక సంఘం ఈ విజయ దశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రాజేంద్రనగర్ స్వామి వివేకానంద ప్రభాత్ శాఖ ఆధ్వర్యంలో విజయ దశమి ఉత్సవం,ఆయుధ పూజ నిర్వహించారు. ఈ ఉత్సవంలో ముఖ్యఅతిథిగా మనే మహాత్మారావు హాజరయ్యారు.ముఖ్య వక్త రాష్ట్రీయ స్వయం సేవక సంఘం చార్మినార్ భాగ,సహ బౌదిఇక ప్రముఖ లాలూ యాదవ్,నగర కార్యవహ ధీమా బాలరాజ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మనే మహాత్మారావు మాట్లాడుతూ..అమ్మవారి కకరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్వయం సేవక కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

### చండీ హెూమంలో పాల్గొన్న భక్తులు..



**జల్ పల్లి, సెప్టెంబర్ 29 (సూర్యరేఖ)** జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామకాలనీలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీరామకాలనీ శ్రీరామమందిరంలో రామ్ సేనయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారి సమక్షంలో అమ్మవారి దీక్షలో ఉన్న భక్తులు సోమవారం ఉదయం చండీ హెూమం నిర్వహించారు.అలాగే రాత్రి అన్నదాన కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలియజేశారు.అమ్మవారి సమక్షంలో పూజలు నిర్వహించిన సభ్యులు బుడిగపాటి శ్రీకాంత్, బాలకృష్ణ,వెంకీ,విశాల్,మహిళలు టీనా,స్వాతి, తదితరులు ఉన్నారు.



# థామ నుంచి ఫస్ట్ సింగిల్ ప్రోమో రిలీజ్




నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా జంటగా నటిస్తున్న లేటెస్ట్ క్రేజీయస్ట్ ప్రాజెక్ట్ 'థామ'. మాడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో నాల్గవ భాగంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నాడు. దినేష్ విజన్, అమర్ కౌశిక్ నిర్మిస్తున్న 'థామ' నుంచి రీసెంట్‌గా వచ్చిన టీజర్‌కు సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ రాగా.. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. 'తుమ్మెరేనహుయే' అంటూ సాగే ఫస్ట్ సింగిల్ ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో రష్మిక లుక్ అండ్ డ్యాన్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. తుమ్మెరేనహుయే సింగిల్ ఫుల్ సాంగ్ రేపు (సెప్టెంబర్ 29)న రాబోతున్నట్లు తెలుపుతూ.. 'లవ్ అండ్ హార్ట్ బ్రేక్ తర్వాత ప్రతీ అమ్మాయి యొక్క వాయిస్ సాక్షిగా చూడండి' అనే క్యాప్షన్ ఇచ్చారు. ప్రజెంట్ ఈ సాంగ్ ప్రోమో రష్మిక ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటుంది. కాగా.. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోన్న ఈ మూవీ దీపావళి స్పెషల్‌గా ఆడియన్స్ ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నది.

# సుడిగాలి సుధీర్ పాన్ ఇండియా మూవీ.. ఆసక్తిగా టైటిల్!

జబర్దస్త్ కామెడీ షో ఫేమ్ తెచ్చుకున్న సుడిగాలి సుధీర్.. ఆ తర్వాత హీరోగానూ ఎంట్రీ ఇచ్చాడు. సాఫ్ట్‌వేర్ సుధీర్, గాలోడు లాంటి చిత్రాలతో మెప్పించాడు. తాజాగా మరో కొత్త సినిమాను ప్రకటించాడు. తన కెరీర్‌లో వస్తోన్న ఐదో చిత్రానికి హైలెస్సో అనే టైటిల్ ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ మూవీకి కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా కనిపించనున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల చేయనున్నారు. ఈ నాలుగు భాషల్లోనూ రిలీజ్ చేసిన మూవీ పోస్టర్స్ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాతో సుడిగాలి సుధీర్ పాన్ ఇండియా హీరోగా మారనున్నారు.

# విక్రమ్‌తో సినిమా.. కథ విన్న తర్వాత రిజెక్ట్ చేశారు: డైరెక్టర్



కోలీవుడ్ నటుడు విక్రమ్‌కు పాన్ ఇండియా రేంజ్‌లో అభిమానులు ఉన్నారు. ఆయనకు కథ నచ్చిందంటే అందులో నటించడానికి ఎంతవరకైనా వెళతారు. అయితే కథ ఆయనకు నచ్చాలి అంతే. వీరదీరసూరన్ చిత్రం తర్వాత విక్రమ్ ఇప్పటివరకు మరో చిత్రంలో నటించలేదు. అయితే పలు కథలు వింటున్నారు. అలా 96, సత్యం సుందరం చిత్రాల దర్శకుడు ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలో నటించనున్నట్లు ఇటీవల ప్రచారం జరిగింది. అయితే అది కూడా సెట్ పైకి వెళ్లలేదు. అందుకు కారణాలను దర్శకుడు ప్రేమ్‌కుమార్ తెలుపుతూ.. తాను విక్రమ్ హీరోగా చిత్రం చేయాలని భావించినప్పుడు కథ రెడీ కాలేదని తెలిపారు. అయితే తన వద్ద ఉన్న రెండు కథలు సింగిల్ లైన్‌లను ఆయనకు వినిపించానని చెప్పుకొచ్చారు. అందులో విక్రమ్‌కు ఒక కథ నచ్చడంతో చేద్దామని కూడా చెప్పారు. దీంతో తాను పూర్తి స్క్రిప్ట్ రెడీ చేసి విక్రమ్ కు చెప్పగా ఆయన ఈ స్క్రిప్ట కాదు మీరు చెప్పిన ప్రేమకథా చిత్రం చేద్దామని మరోసారి చెప్పారు. అయితే ఓ చిత్రానికి కథను సిద్ధం చేసిన తర్వాత మరో కథను రెడీ చేయడానికి చాలా సమయం పడుతుందని విక్రమ్‌తో తాను చెప్పానన్నారు. దీంతో విక్రం హీరోగా చేయాల్సిన కథ అలా నిలిచిపోయిందని దర్శకుడు ప్రేమ్ కుమార్ గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ఆయన మలయాళ స్టార్ నటుడు ఫహాద్ ఫాజిల్ హీరోగా చిత్రం చేయడానికి రెడీ అవుతున్నట్లు తెలిసింది. ఫహాద్ ఫాజిల్‌కు మలయాళంతో పాటు తెలుగు, తమిళంలోనూ మంచి మార్కెట్ ఉంది. ఈయన ఇటీవల వడివేలుతో కలిసి నటించిన మారిశన్ చిత్రం మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. కాగా ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలో ఫాహత్ ఫాజిల్ నటించే చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉందన్నది గమనార్హం.



# ఇండస్ట్రీలో కొత్త రికార్డులు నమోదు చేస్తున్న ఓజీ

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తాజా సినిమా 'ఓజీ బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టిస్తోంది. సెప్టెంబర్ 25న గ్రాండ్‌గా విడుదలైన ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. స్టార్ డైరెక్టర్ సుజిత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రేక్షకుల అంచనాలను మించి తనదైన స్టైల్, పవర్ ఫుల్ యాక్షన్‌తో పవన్ కల్యాణ్ అలరించడంతో సినిమా మొదటి రోజే రూ.154 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ నమోదు చేసి, సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణ సంస్థ అధికారికంగా , 'ఓజీ' సినిమా నాలుగు రోజుల్లోనే రూ.252 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించినట్టు పేర్కొంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ఓ ప్రత్యేక పోస్టర్‌ని విడుదల చేసి సంతోషం వ్యక్తం చేసింది. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదలైన 'ఓజీ' అమెరికాలో కూడా ప్రభంజనం సృష్టిస్తోంది. %వి%5 మిలియన్ (దాదాపు రూ.40 కోట్లు) కలెక్షన్లు వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఓజీ సినిమా ఓవర్సీస్ మార్కెట్లో పవన్ కల్యాణ్ కెరీర్‌లో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలిచింది. పవన్ కల్యాణ్ స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ లుక్, థమన్ సంగీతం, పవర్ఫుల్ బీజీఎం, అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్‌లు, హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్ గ్లామరస్ ప్రెజెన్స్, విలన్‌గా ఇమ్రాన్ హష్మీ పవర్ ఫుల్ రోల్ సినిమాకి చాలా ప్లస్ అయ్యాయి. ఇక ఈ సినిమాలో ప్రముఖులు శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, జగపతి బాబు, ప్రకాశ్ రాజ్, రావు రమేష్, అభిమన్యు సింగ్, తదితరులు తమ పాత్రలతో ఆకట్టుకున్నారు. వెన్నెల కిశోర్, కిక్ శ్యామ్, బిగ్ బాస్ ఫేమ్ శుభశ్రీ రాయగురు లాంటి వారు కూడా కీలక పాత్రల్లో కనిపించి మెప్పించారు ప్రస్తుత టాక్, కలెక్షన్లు చూస్తుంటే పవన్ కల్యాణ్ కెరీర్‌లోనే ఇది మోస్ట్ సక్సెస్‌ఫుల్ సినిమాగా నిలవనుందని విశ్లేషకుల అంచనా. సినిమా సక్సెస్‌తో అభిమానులు ఫుల్ జోష్‌లో ఉండగా, చిత్ర బృందం విజయోత్సవాలకు సిద్ధమవుతోంది. ఓజీకి సీక్వెల్ కూడా ఉంటుందని మేకర్స్ ప్రకటించగా , ఆ సీక్వెల్‌లో పవన్ కళ్యాణ్ నటిస్తారా, లేకుంటే వేరే హీరోతో మూవీని తెరకెక్కిస్తారా అన్నది చూడాలి.



# విలన్ పాత్రలో టాలీవుడ్ హీరోయిన్

టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లు ఉన్న సంగతి తెలిసిందే. కానీ కొంతమంది హీరోయిన్లు ఒకటి లేదా రెండు సినిమాలతోనే పాపులర్ అవుతూ ఉంటారు. అలాంటి వారిలో మీనాక్షి చౌదరి ఒకరు. ఈ పొడుగు కాళ్ళ సుందరి... హర్యానా నుంచి వచ్చి మన టాలీవుడ్ ఇండస్ట్రీలో సెటిల్ అయ్యారు. ఇచ్చట వాహనములు నిలుపరాదు అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈ బ్యూటీ... గుంటూరు కారం, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం లాంటి బంపర్ హిట్ సినిమాలు అందుకున్నారు. దీంతో తెలుగులో మరిన్ని అవకాశాలు ఆమెకు వస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలో బాలీవుడ్ ఇండస్ట్రీ వైపు కూడా ఆమె వెళ్తున్నారు. ప్రస్తుతం ఫోర్స్ 3 సినిమాలో మీనాక్షి చౌదరి ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారట. అయితే ఈ సినిమా తర్వాత... మరో సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీని ఏలేందుకు మీనాక్షి చౌదరి సిద్ధమైనట్లు చెబుతున్నారు. బాలీవుడ్ లో తన సెకండ్ సినిమాలో విలన్ పాత్ర ఆఫర్ వచ్చిందట. ఈ మేరకు ఆమెతో చర్చలు జరుగుతున్నాయట. ఆ నెగిటివ్ పాత్ర చేస్తే.. మీనాక్షి చౌదరి కెరీర్ ఓ రేంజ్ కు వెళుతుందట. ఈ సినిమాపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుందట.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,